17వ వసంతంలోకి

# చురకలు

కరీంనగర్, జగిత్యాల, పెద్దపల్లి, రాజన్న సిరిసిల్ల

శనివారం మే 16 2026 పేజీలు 8

## పంటను విక్రయించడానికి రైతుల పడిగాపులు

- మెరుగైన రీతిలో కొనుగోళ్లు చేపట్టాలి
- అధికారుల అవగాహన రాహిత్యంతో రైతులకు ఇబ్బందులు
- మాజీ మంత్రి, బిఆర్ఎస్ ప్రధాన కార్యదర్శి టి.జీవన్ రెడ్డి



చురకలు ప్రతినిధి,జగిత్యాల, మే 15 : పంటను విక్రయించడానికి రైతుల పడిగాపులు కాస్తున్నారని, మెరుగైన రీతిలో కొనుగోళ్లు చేపట్టాలని, అధికారుల అవగాహన రాహిత్యంతో రైతులకు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని మాజీమంత్రి, బిఆర్ఎస్ ప్రధాన కార్యదర్శి టి.జీవన్ రెడ్డి అన్నారు.జగిత్యాల జిల్లా -2లో

## బదిలీపై వెళ్తున్న డిఎస్పీలకు సన్మానం




- డిఎస్పీల సేవలను కొనియాడిన ఎస్పీ అశోక్ కుమార్

చురకలు ప్రతినిధి, జగిత్యాల,మే 15 : శాంతిభద్రతల పరిరక్షణ, పోలీసింగ్ కార్యక్రమాల అమలులో విశేష సేవలందించిన డీఎస్పీలు రఘు చందర్, శ్రీనివాస్ లు బదిలీపై వెళ్లనున్న సందర్భంగా జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ వారిని ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో జిల్లా ఎస్పీ బదిలీపై వెళ్లనున్న అధికారులకు శాలువాలు కప్పి, జ్ఞాపికలను అందజేసి అభినందనలు తెలిపారు.జిల్లాలో విధులు నిర్వహించిన కాలంలో అధికారులు ప్రజలతో సత్సంబంధాలు కొనసాగిస్తూ జిల్లా పోలీస్ శాఖకు మంచి పేరు తీసుకువచ్చారని కొనియాడారు.ముఖ్యంగా పండుగలు, ఎన్నికలు, ప్రత్యేక బందోబస్తు విధులు, నేర నియంత్రణ, యువతలో మత్తు పదార్థాల నిర్మూలన వంటి అంశాల్లో అధికారులు సమర్థవంతంగా పనిచేశారని పేర్కొన్నారు.పోలీస్ శాఖలో ప్రతి అధికారి తన బాధ్యతలను అంకిత భావంతో నిర్వర్తిస్తూ ప్రజల భద్రతకే ప్రాధాన్యత ఇవ్వాలని, అదే పోలీసింగ్కు అసలైన గుర్తింపని ఎస్పీ తెలిపారు. విధి నిర్వహణలో నిజాయితీ, క్రమశిక్షణ, సేవాభావం ఉంటే ప్రజల ఆదరణతో పాటు ఉన్నతాధికారుల ప్రశంసలు కూడా లభిస్తాయన్నారు. ప్రభుత్వ ఉద్యోగులకు బదిలీ సర్వసాధారణమని ఎక్కడ విధులు నిర్వహించిన అంకిత భావంతో వృత్తి ధర్మాన్ని నిర్వర్తించి పోలీసు శాఖకు మంచి పేరు తీసుకురావాలని -2లో

## పశువుల అక్రమ రవాణాపై ప్రత్యేక నిఘా

- రాబోయే బక్రీద్ పండుగ నేపథ్యంలో జిల్లా సరిహద్దుల్లో విస్తృత తనిఖీలు
- జగిత్యాల జిల్లా ఎస్పీ అశోక్ కుమార్



చురకలు ప్రతినిధి, జగిత్యాల, మే 15 : రాబోయే బక్రీద్ పండుగ సందర్భంగా జిల్లాలో శాంతిభద్రతలు భద్రంగా కొనసాగేందుకు, పశువుల అక్రమ రవాణా, గోవధ నివారణ పై ప్రత్యేక దృష్టి సారించినట్లు జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ తెలిపారు. జిల్లా సరిహద్దు ప్రాంతాల్లో విస్తృత తనిఖీలు నిర్వహిస్తున్నామని, ఎలాంటి అక్రమ కార్యకలాపాలకు ఆస్కారం లేకుండా కట్టుదిట్టమైన చర్యలు చేపడుతున్నామని పేర్కొన్నారు. ఈ సందర్భంగా జిల్లా సరిహద్దులో ఏర్పాటు చేసిన రాయపట్నం, రాజారాం పల్లె, చిల్వకోడూర్ చెకోపోస్టును జిల్లా ఎస్పీ ఆకస్మికంగా తనిఖీ చేశారు. తనిఖీల సమయంలో విధుల్లో ఉన్న పోలీస్ అధికారులకు, సిబ్బందికి పలు సూచనలు చేశారు. జిల్లాలోకి ప్రవేశించే ప్రతి వాహనాన్ని క్షుణ్ణంగా తనిఖీ చేయాలని, ముఖ్యంగా పశువులను తరలిస్తున్న వాహనాల పత్రాలను పూర్తిగా పరిశీలించాలని ఆదేశించారు. ప్రతి వాహనానికి సంబంధించిన వివరాలను రిజిస్టర్లో నమోదు చేయాలని సిబ్బందికి సూచించారు. పశువులను అక్రమంగా తరలించే వాహనాల తనిఖీల విషయంలో ఎట్టి పరిస్థితుల్లోనూ నిర్లక్ష్యం వహించకూడదని, అనుమానాస్పదంగా సంచరించే వాహనాలు, వ్యక్తులపై ప్రత్యేక నిఘా ఉంచాలని, రాత్రి వేళల్లో మరింత అప్రమత్తంగా విధులు నిర్వహించాలని సూచించారు. అక్రమంగా గోవులను రవాణా చేస్తున్నారనే పేరుతో కొందరు వ్యక్తులు లేదా సంఘాలు బృందాలుగా ఏర్పడి చట్టాన్ని తమ చేతుల్లోకి తీసుకోవడం, అల్లర్లు సృష్టించడం వంటి చర్యలకు పాల్పడే వారిపై కూడా కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. చట్టాన్ని అమలు చేసే బాధ్యత పూర్తిగా పోలీసు శాఖదేనని, ఎవరూ స్వచ్ఛందంగా చట్టాన్ని చేతుల్లోకి తీసుకోవద్దని అన్నారు. జిల్లాలో శాంతిభద్రతలకు విఘాతం కలిగించే ఎలాంటి చర్యలనైనా ఉపేక్షించబోమని, ప్రజలు కూడా పోలీస్ శాఖకు సహకరించి అనుమానాస్పద ఘటనలు గమనించిన వెంటనే సమీప పోలీస్ స్టేషన్కు లేదా డయల్ 100 కు సమాచారం అందించాలని కోరారు.ఈ కార్యక్రమంలో డిఎస్పి పురుషోత్తం రెడ్డి, ధర్మపురి సీఐ రామ్ నరసింహరెడ్డి,ఎస్ఐలు మహేష్, ఉదయ్ కుమార్, కృష్ణ సాగర్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## మిల్లింగ్ ప్రక్రియను వేగవంతం చేయాలి

- జగిత్యాల జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్



చురకలు విలేకరి,ధర్మపురి, మే 15 : జిల్లాలో వరి ధాన్యం కొనుగోళ్ల సేకరణ, నిల్వలు, మిల్లింగ్ ప్రక్రియను వేగవంతం చేయాలనే ఉదేశ్యంతో జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ శుక్రవారం ధర్మపురి మండలం, జైనా, రాజారాం గ్రామంలోని వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను, దుబ్బల గూడెం గ్రామంలో మొక్కజొన్న గోదాం, దమ్మన్న పేట గ్రామంలోని పరమేశ్వర రైస్ మిల్, ధనలక్ష్మి రైస్ మిల్లులను ఆకస్మికంగా పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ మాట్లాడుతూ కేంద్రాలకు వచ్చిన వరి ధాన్యాన్ని మ్యాచర్ వచ్చిన వెంటనే ఆలస్యం లేకుండా తూకం వేసి మిల్లులకు తరలించాలని అధికారులను ఆదేశించారు.. రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా, సకాలంలో ధాన్యం కొనుగోలు ప్రక్రియను పారదర్శకంగా నిర్వహించాలని సూచించారు. ధాన్యం తూకం, నిల్వ మరియు రవాణా ప్రక్రియల్లో ఎటువంటి నిర్లక్ష్యం ఉండకూడదని, రైతులకు సమగ్ర సేవలు అందేలా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులకు తెలిపారు. రాష్ట్రంలో మరియు జిల్లాలో అకాల వర్షాలు ఉన్నందున వారి ధాన్యం కొనుగోలు కేంద్రాల నిర్వహకులు కొనుగోలు కేంద్రాల నిర్వహకులు గన్ని సంచులు, టార్ఫలిన్ లు అందుబాటులో ఉంచుకోవాలని అన్నారు. ధాన్యం కొనుగోలు చేసిన వెంటనే డాటా ఎంట్రీ ఆన్లైన్ చేసి రైతులకు ఖాతాలో డబ్బులు జమ -2లో

## బాలల హక్కుల రక్షణ అందరి బాధ్యత

- బాల్య వివాహాలతో జరిగే ఇబ్బందులపై అవగాహన కల్పించాలి
- బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ చైర్ పర్సన్ కొత్తకోట సీతా దయాకర్ రెడ్డి
- పాల్గొన్న ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్, జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్, ఎస్పీ మహేష్ బి గితే



చురకలు ప్రతినిధి సిరిసిల్ల, మే 15 : బాలల హక్కుల రక్షణ అందరి బాధ్యతని బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ చైర్ పర్సన్ కొత్తకోట సీతా దయాకర్ రెడ్డి పేర్కొన్నారు. స్త్రీ, మహిళా, శిశు, వృద్ధుల, దివ్యాంగుల, ట్రాన్స్ జెండర్స్ ల సంక్షేమ శాఖ ఆద్వర్యంలో రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలోని ఫంక్షన్ హాల్ లో బాలల హక్కుల పరిరక్షణపై రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలో సర్పంచులు, మున్సిపల్ వార్డ్ సభ్యులు, అంగన్వాడీ టీచర్లకు అవగాహన కార్యక్రమాన్ని శుక్రవారం నిర్వహించగా, ముఖ్య అతిథిగా బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ చైర్ పర్సన్ కొత్తకోట సీతా దయాకర్ రెడ్డి, ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్, జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్, ఎస్పీ మహేష్ బి గితే, బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ సభ్యులు వచన్ -2లో

## ఆసరా పెన్షన్ పొందుతున్న లబ్ధిదారుల పరిశీలన

**-రాయికల్ మున్సిపల్ కమిషనర్ మనోహర్**



**చురకలు విలేకరి, రాయికల్, మే 15 :** రాయికల్ పట్టణంలో వృద్ధ ,వికలాంగ ,ఒంటరి మహిళ ఆసరా పెన్షన్ పొందుతున్న వారి వివరాలను మున్సిపల్ అధికారులు ఇంటింటికి తిరిగి పరిశీలించనున్నట్లు మున్సిపల్ కమిషనర్ మనోహర్ శుక్రవారం తెలిపారు.ఈనెల 16వ తేదీ నుండి జూన్10 వ తేది వరకు వార్డుల వారీగా మున్సిపల్ సిబ్బంది ఇంటింటికి తిరుగుతూ పెన్షన్ పొందుతున్న లబ్ధిదారుల జీవన ప్రమాణ ధ్రువీకరణ చేపట్టనున్నట్లు తెలిపారు. ఈ లైవ్ నెస్ ముఖ్య ఉద్దేశం మరణించిన వారి బ్యాంకు ఖాతాలో ఆసరా పెన్షన్ విడుదల కాకుండా నిరోధించడం,కొత్త పెన్షన్ మంజూరుకు అవకాశం కల్పించేందుకు సులువు అవుతుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం, కలెక్టర్ ఆదేశాల మేరకు మున్సిపల్ కార్యాలయ వార్డు అధికారులు రాయికల్ పట్టణములోని అన్ని వార్డులలో ఇంటింటికి తిరుగుతు పెన్షన్ లబ్ధిదారుల యొక్క ఫేస్ రికగ్నిషన్( ఎఫ్ ఆర్ ఎస్),బయోమెట్రిక్ వెలిముద్రల ద్వారా లైవ్ నెట్ వెరిఫికేషన్ ను మొబైల్ అప్లికేషన్ ద్వారా చేపడతారని ఆసరా పెన్షన్ లబ్ధిదారులు మున్సిపల్ అధికారులకు సహకరించాలన్నారు.

## అక్రమ ఇసుక రవాణా చేస్తున్న రెండు ట్రాక్టర్లు పట్టివేత




**చురకలు విలేఖరి,కరీంనగర్ మే15 :** శుక్రవారం రోజున పోలీసులు గ్రామాల్లో పెట్రోలింగ్ నిర్వహిస్తుండగా చేగుర్తి గ్రామానికి చెందిన ఎలకపెల్లి సందీప్ అనునతడు మరియు బొడ్డు శ్రీకాంత్ అనువారు తమ ట్రాక్టర్ల నందు మానేరు వాగు నుండి ఇసుకను దొంగలించి తమ ట్రాక్టర్లలో కరీంనగర్ వైపుకు తరలిస్తుండగా బొమ్మకల్ గ్రామంలోని ఫ్లైఓవర్ బ్రిడ్జి వద్ద మరియు చేగుర్తి గ్రామం వద్ద కరీంనగర్ రూరల్ పోలీసులు పట్టుకున్నారు.అట్టి ట్రాక్టర్లను సీజ్ చేసి నిందితులపై కేసు నమోదు చేసి తదుపరి చర్య నిమిత్తం కోర్టుకు పంపించడం జరిగింది.ఎవరైనా అక్రమ ఇసుక రవాణాకు పాల్పడితే వారిపై కఠిన చర్యలు సస్పెక్ట్ షీట్లు తెరుస్తామని కరీంనగర్ రూరల్ సీఐ నిరంజన్ రెడ్డి హెచ్చరించారు.

## పంటను విక్రయించడానికి రైతుల పడిగాపులు



**మొదటి పేజీ తరువాయి...**కేంద్రంలోని బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో మాజీ మంత్రి, బిఆర్ఎస్ ప్రధాన కార్యదర్శి టి.జీవన్ రెడ్డి విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ఆరుగాలం కష్టపడి పండించిన పంట విక్రయించుకోవాడానికి రైతులు పడిగాపులు కాస్తున్నారని, గత ఏడాది కన్నా మెరుగైన రీతిలో కొనుగోలు చేపట్టాలని, గతేడాది రెండున్నర లక్షల ధాన్యం సేకరిస్తే ఈ ఏడాది లక్ష 20వేలు కొనుగోలు చేశారని, ధాన్యం రవాణా చేసేందుకు లారీలు ఎందుకు తగ్గిపోయాయని, అధికారులకు అవగాహన ఉండాల్సిన అవసరం లేదా అని ప్రశ్నించారు. క్వింటాల్కు అదనపు తూకంతో రైతులు నష్టపోతున్నారు. ధాన్యం రవాణా చేసేందుకు లారీలు కమరుగై, ట్రాక్టర్లు కన్పిస్తున్నాయని, తూకం వేసేందుకు గన్ని బ్యాగులు లేవని, ఎవరి ధాన్యం వారే తరలించుకోవాల్సిన దుస్థితి నెలకొందన్నారు. జగిత్యాల ఎమ్మెల్యే లేఖలు రాయడం పక్కన పెట్టి, సీఎం దగ్గరకు వెళ్ళి మాట్లాడితే స్థలం మంజూరు చేస్తారని, స్థలం మంజూరు చేసి, తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవం రోజున యంగ్ ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్, కేంద్రీయ విద్యాలయం, ప్రారంభించాలన్నారు. ఎమ్మెల్యే కేంద్రీయ విద్యాలయం కోసం స్థలం కేటాయింపు పోరాడి సాధించినట్లు ఎమ్మెల్యే వ్యవహరిస్తున్నారని, ఎమ్మెల్యే చిత్తశుద్ధిని ప్రజలు గమనిస్తున్నారన్నారు.

# బాలల హక్కుల రక్షణ అందరి బాధ్యత

**మొదటి పేజీ తరువాయి...**కుమార్ రెడ్డి, బండి అపర్ణ, మద్రిపల్లి చందన, గోగుల సరిత, వందన గౌడ్, ప్రేమలత అగ్రవాల్ హాజరయ్యారు.ముందుగా జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు.పిల్లల రక్షణ.. సమాజం బాధ్యత టోల్ ఫ్రీ నంబర్లతో రూపొందించిన పోస్టర్లను ఆవిష్కరిం చారు. కిశోర బాలికలకు శిక్షణ ఇచ్చేందుకు కుట్టు మిషన్ అందజేశారు.బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ చైర్ పర్సన్ కొత్తకోట సీతా దయాకర్ రెడ్డి మాట్లాడుతూ.. ప్రతి గ్రామం,మున్సిపల్ వార్డుల్లో బాలల హక్కుల పరిరక్షణ కమిటీలు ఏర్పాటు చేయాలని,బాల్య వివాహాలతో కలిగే ఇబ్బందులపై అవగాహన కల్పించాలని,బాల్య వివాహాలు అడ్డుకో వాలని సూచించారు. పాఠశాలల్లో డ్రాప్ ఔట్లు ఉండవద్దని, ప్రభుత్వ రెసిడెన్షియల్ విద్యాలయాల్లో సౌకర్యాలపై వివరించి.. ప్రవేశం కల్పించాలని ఆదేశించారు.బాల కార్మిక వ్యవస్థ ఉండవద్దని స్పష్టం చేశారు.గ్రామ పంచాయతీ అభివృద్ధి తోపాటు ప్రతి నెలా సమావేశం ఏర్పాటు చేసి.. బాలల స్థితిగతులు, ఇబ్బందులు గుర్తించాలని సూచించారు. 1098 హెల్ప్ లైన్ వినియోగించుకోవాలని తెలిపారు.అంగన్వాడీ కేంద్రాల్లో పోషకాహారం సద్వినియోగం చేసుకోవాలని పిలుపు నిచ్చారు. పిల్లలకు వ్యాక్సిన్లు ఇప్పించాలని సూచించారు. బాలలే దేశ భవిష్యత్ అని, అందరి సహకారంతోనే ప్రతి సామాజిక రుగ్మతలోని నిర్మూలించవచ్చని పేర్కొన్నారు.మగ,ఆడపిల్లల ఇద్దరం సమానమని స్పష్టం చేశారు. ప్రతి వివాహం నమోదు కావాలని సూచించారు. అంగన్వాడీ కేంద్రాల్లో సౌకర్యాలపై వివరించాలని తెలిపారు.ఆరు ఏండ్ల లోపు పిల్లలు చేర్పించాలని ఆదేశించారు. స్థానిక సమస్యలను జిల్లా అధికారుల దృష్టికి తీసుకురావాలని సూచించారు. బాల బాలికలకు అవగాహన కల్పించాలని,చదువుతోనే సామాజిక.ఆర్థిక మార్పు సాధ్యమని తెలిపారు.ప్రభుత్వ విప్ వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ..18 ఏండ్ల లోపు బాల, బాలికలను కమిటీలు సంరక్షించాలని సూచించారు. అంగన్వాడి కేంద్రాల్లో పిల్లలకు పౌష్టికాహారం అందించాలని తెలిపారు. జిల్లాలో 100కు పైగా అంగన్వాడీల భవనాలు నిర్మిస్తున్నామని వెల్లడించారు.ఉచిత విద్యుత్ సరఫరా చేస్తున్నామని పేర్కొన్నారు.బాలలపై వేధింపులు,బాల్య వివాహాలు నిరోధించాలని ఆదేశించారు.సర్పంచులు అంగన్వాడి కేంద్రాలు,స్కూల్స్‌లో సందర్శించాలని సూచించారు.గ్రామ అభివృద్ధి, సంక్షేమంతోపాటు చిన్నారులు హక్కుల రక్షణకు చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు.బాల్య వివాహాలు నిరోధానికి ప్రభుత్వ అనేక పథకాలు అమలు చేస్తుందని వివరించారు. తెలంగాణ పబ్లిక్ స్కూళ్లు రానున్నాయని, గ్రామాల్లో పిల్లల స్కూల్స్ నుంచి డ్రాప్ ఔట్ కావద్దని తెలిపారు.విద్యపై రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ పెట్టిందని, డైట్ చార్జీలు 40 శాతం, కాస్మొటిక్ ఛార్జీలు పెంచిందని, మెనూ ప్రకారం నాణ్యమైన భోజనం అందిస్తున్నామని పేర్కొన్నారు. యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూళ్లు నిర్మిస్తున్నామని వెల్లడించారు. ప్రతి గ్రామంలో అంగన్వాడీ టీచర్లు, ఆయాలు, సర్పంచులు, కార్యదర్శులు బాలల అభివృద్ధికి కృషి చేయాలని సూచించారు.

**వేగంగా ధాన్యం కొనుగోళ్లు**

జిల్లాలోని అన్ని ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో వేగంగా కొనుగోలు చేస్తున్నామని ప్రభుత్వ విప్,వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ తెలిపారు.రైతులు పండించిన ధాన్యం చివరి గింజ వరకు కొంటామని స్పష్టం చేశారు.ధాన్యం తరలింపునకు లారీలు,ట్రాక్టర్లు, వ్యాన్లు అందుబాటులో పెట్టామని, ఇప్పటి వరకు 40 శాతానికి పైగా కొనుగోలు చేశామని తెలిపారు.జిల్లాలో కార్మిక... ధార్మిక క్షేత్రం అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ పెట్టిందని, జిల్లాలో రూ.1000 కోట్లతో అభివృద్ధి పనులు కొనసాగుతున్నాయని వెల్లడించారు.జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడుతూ.. ప్రతి గ్రామం, మున్సిపల్ వార్డ్ ల్లో బాలల హక్కుల కమిటీ ఏర్పాటు చేయాలని సూచించారు .చట్ట ప్రకారం లింగ నిర్ధారణ పరీక్షలు నేరమని తెలిపారు.అనాథలకు ప్రభుత్వం ప్రతి నెలా మిషన్ వాత్సల్య కింద ప్రతి నెలా రూ.4000 సహాయం అందిస్తుందని, జిల్లాలో 117 మంది పిల్లలకు ప్రతి నెలా పంపిణీ చేస్తున్నామని వెల్లడించారు.ఇంకా ఎవరైనా ఉంటే తమ గ్రామంలోని అంగన్వాడీ కేంద్రాల్లో సమాచారం ఇవ్వాలని సూచించారు. పిల్లలను దత్తత కూడా చట్ట ప్రకారం తీసుకోవాలని, ఆన్లైన్ లో దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. పంచాయతీ కార్యదర్శి అంగన్వాడీ కేంద్రాల్లో పోషకాహారం ఇస్తున్నారా లేదా పరిశీలించాలని, ప్రతి వారంలో ఒక రోజు పంచాయతీ కార్యదర్శి పిల్లలతో కలిసి భోజనం చేయాలని సూచించారు. ప్రభుత్వ నిబంధనలు పాటిస్తూ బాలల హక్కుల పరిరక్షణకు అన్ని చర్యలు తీసుకుంటున్నామని పేర్కొన్నారు.ఎస్పీ మహేష్ బి గితే మాట్లాడుతూ..బాలల హక్కుల పరిరక్షణ కోసం పకడ్బందీ చర్యలు తీసుకుంటున్నామని పేర్కొన్నారు. కార్మిక శాఖ అధికారులతో కలిసి ఆపరేషన్ ముస్కాన్ నిర్వహించి.. బాల కార్మికులకు విముక్తి కల్పించామని తెలిపారు. .కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్లు స్వరూపారెడ్డి, రాములు నాయక్, రాజు, మున్సిపల్ చైర్ పర్సన్ జిందం కళ, జిల్లా సంక్షేమ శాఖ అధికారి లక్ష్మీరాజం , సిరిసిల్ల ఆర్డీఓ రాజేందర్ రెడ్డి, డీఎస్పీ నాగేంద్రచారి పాల్గొన్నారు.

# మిల్లింగ్ ప్రక్రియను వేగవంతం చేయాలి

**మొదటి పేజీ తరువాయి...**అయ్యే విధంగా చుడాలని అన్నారు. అదేవిధంగా మిల్లుల వద్ద త్వరగా అన్లోడింగ్ చేసుకునే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. ధాన్యం కొనుగోలు కేంద్రాల వద్ద టార్పాలిన్ కవర్లు అవసరం మేరకు అందుబాటులో ఉంచుకొని ప్యాడిని ప్రొటెక్ట్ చేయాలన్నారు. కొనుగోలు కేంద్రాల నుండి రైస్ మిల్లులకు వస్తున్న వరి ధాన్యాన్ని ఆలస్యం చేయకుండా అన్లోడ్ చేసిన వెంటనే లారీలను త్వరితగతిన పంపించాలని మిల్లర్లను ఆదేశించారు. రైతులు మరియు రవాణాదారులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ధాన్యం దిగుమతి,నిల్వ,మిల్లింగ్ ప్రక్రియలను సమర్థవంతంగా నిర్వహించాలన్నారు. మిల్లుల్లో ధాన్యం నిల్వలు, తేమ శాతం, మిల్లింగ్ సామర్థ్యం తదితర అంశాలను పరిశీలించి, ప్రభుత్వ నిబంధనల మేరకు పనులు సక్రమంగా నిర్వహించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.మిల్లర్లు హమాలీలను అందుబాటులో ఉంచుకొని వచ్చిన ధాన్యాన్ని దింపుకోవాలని అలాగే మిల్లర్లు, ట్రాన్స్పోర్టర్లు, అధికారులు సమన్వయం చేసుకొని కొనుగోలు కేంద్రాల నుండి ధాన్యం మిల్లులకు తరలించేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.లారీలు ఆలస్యం అయితే గ్రామాల్లోని ట్రాక్టర్లు ఉపయోగించుకోవాలని వాటికి ప్రభుత్వం డబ్బులు చెల్లిస్తుందన్నారు.ఈ పరిశీలనలో జగిత్యాల ఆర్డీవో మధు సూదన్, సివిల్ సప్లయ్స్ డిఎం జితేంద్ర ప్రసాద్, తహసీల్దార్,ఎరుకొండ శ్రీనివాస్, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## బదిలీపై వెళ్తున్న డిఎస్పీలకు సన్మానం




**మొదటి పేజీ తరువాయి...** సూచించారు. కొత్తగా బదిలీ అయిన ప్రాంతాల్లో కూడా ఇదే విధమైన సేవా తత్వంతో పనిచేసి ప్రజలకు మరింత చేరువ కావాలని, తమ అనుభవంతో పోలీస్ శాఖకు మంచి పేరు తీసుకు రావాలని ఆకాంక్షించారు.ఈ సందర్భంగా బదిలీపై వెళ్లనున్న డీఎస్పీలు కూడా జగిత్యాల జిల్లాలో పనిచేసిన అనుభవాలను గుర్తు చేసుకుంటూ జిల్లా ఎస్పీ మార్గదర్శకత్వంలో పనిచేయడం గర్వంగా భావిస్తున్నామని తెలిపారు. జిల్లాలో అన్ని విభాగాల అధికారులు, సిబ్బంది సహకారం ఎల్లప్పుడూ లభించిందని పేర్కొన్నారు. జిల్లాలో పని చేసే అవకాశం రావడం సంతోషాన్ని ఇచ్చిందని, సమర్థవంతంగా పనిచేసిన మధుర స్మృతులతో బదిలీ పై వెళ్లడం ఆనందంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ చేతన్ నితిన్, డీఎస్పీలు పురుషోత్తం రెడ్డి, రాములు, రఘు చందర్, శ్రీనివాస్, సీఐలు, ఎస్ఐలు, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## కోరుట్ల కోర్టుకు ఫ్రీ లీగల్ ఎయిడ్ కౌన్సిల్‌గా చాప వందన నియామకం



**చురకలు ప్రతినిధి కోరుట్ల, మే 15 :** కోరుట్ల జ్యుడీషియల్ మెజిస్ట్రేట్ ఆఫ్ ఫస్ట్ క్లాస్ కోర్టుకు కోరుట్ల పట్టణానికి చెందిన న్యాయవాది చాప వందనను ఫ్రీ లీగల్ ఎయిడ్ కౌన్సిల్‌గా జిల్లా ప్రిన్సిపల్ డిస్ట్రిక్ట్ జడ్జి సి. రత్న పద్మావతి నియమించారు .తెలంగాణ రాష్ట్ర లీగల్ సర్వీస్ అథారిటీ ఆదేశాల మేరకు ఈ నియామకం జరిగినట్లు తెలిపారు.ఈ పదవిలో చాప వందన 3 సంవత్సరాల పాటు కొనసాగనున్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఆర్థికంగా వెనుకబడిన ప్రజలకు ఉచిత న్యాయ సహాయం అందించేందుకు కృషి చేస్తానని తెలిపారు.చాప వందన నియామకంపై కోరుట్ల కోర్టు జడ్జి కాసుల పవని, కోరుట్ల బార్ అసోసియేషన్ అధ్యక్షుడు తోట ఆంజనేయులు, కోశాధికారి చింతకింది ప్రేమ్‌తో పాటు సీనియర్ న్యాయవాదులు తన్నీరు శ్రీనివాసరావు, కడకుంట్ల సదాశివరాజు, చాప కిషోర్, బోయిని సత్యనారాయణ, కడకుంట్ల దినేష్, బత్తి నరసయ్య, కొంపల్లి సురేష్, నరేందర్, ఉమా, పద్మ, కళ తదితరులు అభినందనలు తెలిపారు.

# కొనుగోలు కేంద్రంలో విద్యుత్ మరమ్మతులు

**-ఇటీవల తప్పిన విద్యుత్ ప్రమాదం**
**-స్పందించిన ఎఇ సతీష్**
**-కేంద్రంలో రెండు విద్యుత్ స్థంబాల ఏర్పాటు**





**చురకలు విలేకరి ఇబ్రహింపట్నం మే (15) :** జగిత్యాల జిల్లా ఇబ్రహింపట్నం మండలం లోని పకీర్ కొండాపూర్ గ్రామంలో ఐకెపి వద్ద కొనుగోలు సెంటర్ లారీ ట్రాన్స్పోర్ట్ గని సంచులు కరెంటు వైర్లు తగిలి పెను ప్రమాదం తప్పింది.విద్యుత్ స్దంబల కు వైర్లు లుస్ గా ఉడటంతో గ్రామ సర్పంచ్ తోట రమేష్ ఇబ్రహీంపట్నం విధ్యుత్‌శాఖ ఏఈ సతిష్‌కు వివరించగా స్పందించిన ఎఇ శుక్రవారం రెండు విధ్యుత్ స్దంబల ను వేసి ప్రమాదం జరగకుండా మరమ్మతులు చెయించారు.సకాలం లో స్పదించి వద్ద లారీకి కరెంటు వైర్లు అంటకుండా చేసిన ఏఈ కి సర్పంచ్ తోట రమేష్ , గ్రామ రైతులు కృతజ్ఞతలు తెలిపారు.

## ఎమ్మార్పీఎస్ జిల్లా సోషల్ మీడియా ఇంచార్జిగా

# 'నక్క సతీష్ మాదిగ' నియామకం

**-మందకృష్ణ మాదిగ ఆశయ సాధన లక్ష్యం**



**చురకలు విలేకరి జగిత్యాల మే (15) :** జగిత్యాల జిల్లా ఎమ్మార్పీఎస్ సోషల్ మీడియా ఇంచార్జిగా జగిత్యాల రూరల్ మండల పరిధిలోని జాబితాపూర్ గ్రామానికి చెందిన నక్క సతీష్ మాదిగ నియమితులయ్యారు. శుక్రవారం జగిత్యాలలో జరిగిన కార్యక్రమంలో ఎంఎస్పి, ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు దుమల గంగారం జిల్లా అధికార ప్రతినిధి బెజ్జంకి సతీష్ ఆయనకు నియామక పత్రాన్ని అందజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. పద్మశ్రీ మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు, ఎమ్మార్పీఎస్ బలోపేతానికి నిరంతరం కృషి చేస్తున్న నక్క సతీష్ సేవలను గుర్తించి ఈ బాధ్యతలు అప్పగించినట్లు తెలిపారు. సోషల్ మీడియా వేదికగా ఉద్యమ గళాన్ని వినిపించడంలో సతీష్ కీలక పాత్ర పోషిస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు.తన నియామకంపై నక్క సతీష్ స్పందిస్తూ.. "ఎమ్మార్పీఎస్ ఉద్యమంలో భాగస్వామ్యం కావడం నా అదృష్టంగా భావిస్తున్నాను. నాపై నమ్మకంతో ఈ బాధ్యతను అప్పగించిన జిల్లా నాయకత్వానికి, సహకరించిన ప్రతి ఒక్కరికీ ప్రత్యేక కృతజ్ఞతలు. రాబోయే రోజుల్లో ఎమ్మార్పీఎస్ ఆశయాలను సోషల్ మీడియా ద్వారా ప్రజల్లోకి తీసుకెళ్తానని పేర్కొన్నారు.

# సీనియర్ సిటిజెన్స్ సమాజ మార్గదర్శకులు

**-జిల్లా సంక్షేమాధికారి ఆడెపు భాస్కర్**



**చురకలు విలేకరి, జగిత్యాల,మే 15 :**

సీనియర్ సిటిజెన్స్ సమాజ మార్గదర్శకులని జిల్లా సంక్షేమాధికారి ఆడెపు భాస్కర్ అన్నారు. సంక్షేమాధికారి కార్యాలయంలో తెలంగాణ ఆల్ సీనియర్ సిటిజెన్స్ అసోసియేషన్ జగిత్యాల జిల్లా శాఖ అధ్యక్షులు హరి అశోక్ కుమార్ ఆధ్వర్యంలో ముద్రించిన వృద్ధుల సంరక్షణ చట్టం అవగాహన పుస్తకాలను జిల్లా సంక్షేమాధికారి భాస్కర్ ఆవిష్కరించారు.ఈ సందర్భంగా జిల్లా సంక్షేమా ధికారి మాట్లాడుతూ సీనియర్ సిటిజెన్స్ అయిన తల్లి దండ్రులను విస్మరిస్తే చట్టపరమైన చర్యలు తప్పవన్నారు.నిరాధరణకు గురవుతున్న వయో వృద్ధుల కేసుల్లో కౌన్సిలింగ్ చేస్తు పరిష్కరిస్తున్న సీనియర్ సిటిజెన్స్ జిల్లా అధ్యక్షులు హరి అశోక్ కుమార్‌ను,వారి సంఘం ప్రతినిధులను అభినందించారు.సీనియర్ సిటిజెన్స్ జిల్లా అధ్యక్షులు హరి అశోక్ కుమార్ మాట్లాడుతూ డే కేర్ సెంటర్, ప్రభుత్వ వృద్ధాశ్రమం, సఖీ కేంద్రం పరిస్థితులను వివరిస్తూ అభివృద్ధికి తగు చర్యలు తీసుకోవాలని కోరారు. జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్ ఆధ్వర్యంలో జగిత్యాల, కోరుట్ల, మెట్ పల్లి డివిజన్లలో ఆర్డీవోలు వయోధికుల కేసుల పరిష్కారంలో మా అసోసియేషన్ సహకారంతో రాష్ట్రములో నెంబర్ వన్ గా నిలిచారన్నారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు పి.సీ. హన్మంత్ రెడ్డి,జిల్లా ప్రధాన కార్యదర్శి గౌరి శెట్టి విశ్వనాథం,కోశాధికారి వెల్ముల ప్రకాష్ రావు,ఆర్గనైజింగ్ కార్యదర్శులు కే.సత్యనారాయణ, ఎం.డి.యాకూబ్,కోరుట్ల అధ్యక్షులు పబ్బా శివానందం,మెట్‌పల్లి అధ్యక్షులు వొజ్జల బుచ్చి రెడ్డి, ధర్మపురి అధ్యక్షులు కండ్లె గంగాధర్ ,బుగ్గారమ్ అధ్యక్షులు దుబ్బేశం, ప్రతినిధులు బాలయ్య,ఎం.డి.ఎక్బల్, సయ్యద్ యూసుఫ్, కరుణ, ఎఫ్.ఆర్.ఓ.కొండయ్య, సూపరేండెంట్ చంద్రమోహన్ తదితరులు పాల్గొన్నారు.

# ఈ నెల 20న దేశవ్యాప్త మెడికల్ షాపుల బంద్



**చురకలు విలేకరి, కొడిమ్యాల, మే 15 :** ఆన్లైన్లో మందుల విక్రయాలు, నాసిరకం మందులను అరికట్టాలని, కార్పొరేట్ కంపెనీల డిస్కౌంట్ లను నిలిపివేయాలంటూ ఈనెల 20వ తేదిన దేశ వ్యాప్తంగా తలపెట్టిన మెడికల్ షాప్ ల బంద్ లో భాగంగా శుక్రవారం కొడిమ్యాల తహసీల్దార్, ఎస్ఐలకు కొడిమ్యాల మండల కేమిస్ట్ అధ్యక్షులు మొగిలిపాలేం శ్రీనివాస్ ఆధ్వర్యంలో వినతిపత్రం అందించారు.శ్రీనివాస్ మాట్లాడుతూ కొడిమ్యాల ప్రజలు ఒక్కరోజు బంద్ కార్యక్రమానికి సహకరించాలని, దీర్ఘకాళిక మందులు ముందుగా అవసరానికి సరిపడ ఉంచుకోవాలని కోరారు.ఈ కార్యక్రమం లో ప్రధాన కార్యదర్శి మధు, ఉపాధ్యక్షులు ప్రవీణ్ మాజీఅధ్యక్షులు రఘునందన్, ఆర్ఎంపి అధ్యక్షులు పులి వెంకటేష్, కేమిస్ట్‌లు మంచాల శ్రీనివాస్, ప్రభాకర్, విట్టల్, లింగం కుమార్, రంజిత్, తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ అంతరాయానికి సహకరించాలి

**-ఇబ్రహీంపట్నం విధ్యుత్ శాఖ ఏ ఈ సతీష్**



**చురకలు విలేకరి ఇబ్రహింపట్నం మే (15) :** విద్యుత్ అంతరాయానికి విద్యుత్ వినియోగదారులు సహకరించాలని ఇబ్రహీంపట్నం మండల విధ్యుత్ శాఖ ఎఇ సతీష్ శుక్రవారం అన్నారు.ఈసందర్భంగా అయన మాట్లాడుతూ మండలంలోని ఎర్దండి గ్రామంలోని 33/11 కెవి సబ్ స్టేషన్ లో మరమ్మతుల దృశ్య శనివారం ఉదయం 09:00 గంటల నుండి మధ్యహ్నం 12:00 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేయబడునని,సబిస్టేషన్ పరిధిలో గల విద్యుత్ వినియోగదారులు,రైతులు సహకరించాలని ఎఇ సుచించారు.

## తూకం వేసిన ధాన్యం వెంటనే గోదాంకు తరలించాలి

**-మెట్‌పల్లి ఆర్డీఓ నర్సింహారావు**



**చురకలు విలేకరి ఇబ్రహింపట్నం మే (15) :** తుకం వేసిన వరిదాన్యం ను వెంటనే గోదాంకు తరలించాలని జగిత్యాల జిల్లా మెట్‌పల్లి ఆర్‌డిఓ నర్సింహ రావు అన్నారు.శుక్రవారం ఇబ్రహింపట్నం మండల కేంద్రంలో సహకారసంఘ ఎర్పాటు చేసిన కోనుగోలు కేంధ్రంను ఆర్‌డిఓ పరిశీలించారు.ఈసందర్భంగా అయాన మాట్లాడుతూ మ్యాచర్ వచ్చిన దాన్యంను వెంటనే తుకం వేసి సంబదిత రైస్ మిల్లుకు పంపాలన్నారు.లారిల కోరత ఉంటే దాన్యం తడవకుండా చుసుకోని గోదం లో బధ్రపరచాలన్నారు.నిర్వహకులు తాలిపన్ కవర్లు అందుబాటులో ఉంచుకోవలనీ సుచించారు.ఈకార్యక్రమంలో తహాశీల్దార్ వరప్రసాద్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## కొనుగోలు కేంద్రాల పరిశీలన



**చురకలు విలేకరి ఇబ్రహింపట్నం మే (15) :** జగిత్యాల జిల్లా ఇబ్రహీంపట్నం మండలంలోని గోధూర్,ఇబ్రహీంపట్నశీ కోనుగోలు కేంద్రలను శుక్రవారం ఇబ్రహింపట్నం ఎంపీడీవో సిహెచ్ గణేష్ సందర్శించారు.ఈ సందర్భంగా ఎంపిడిఓ మాట్లాడుతూ కేంద్రాలలో వరి ధాన్యలను వెంటనే కొనుగోలు చెసీ తూకం వేసి మ్యాచార్ వచ్చిన దాన్యంను మిల్లకు తరలిచెందుకు లారీలు, ట్రాక్టర్ల ద్వారా తరలించాలని సిబ్బంది కి సుచించారు.ఈ కార్యక్రమంలో ఏపిఎం శంకర్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## సన్మానం



**చురకలు విలేఖరి, హుజురాబాద్, మే, 15 :** ఈరోజు ఇండియన్ గ్యాస్ స్థాపించి 37 సంవత్సరాలు పూర్తి చేసుకుని 38 సంవత్సరాలలో అడుగుపెడుతున్న ఇండియన్ గ్యాస్ వార్షికోత్సవం జరుపుకున్న ఇండియన్ గ్యాస్ మేనేజర్ దేవేందర్ రెడ్డి మరియు సిబ్బంది గ్యాస్ ఏజెన్సీ ప్రారంభం అయిన రోజు మబ్బులు హుస్సేన్ గారు గ్యాస్ కనెక్షన్ తీసుకున్నారు నేటికీ 37 సంవత్సరాలు దీని సందర్భంగా గ్యాస్ డిస్ట్రిబ్యూటర్ పీవీ మదన్ మోహన్ రావు, దేవేందర్ రెడ్డి మరియు వారి సిబ్బంది మహమ్మద్ మక్బుల్స్ కు సన్మానించినారు.

## కోటేశుని సన్నిధిలో అన్నప్రసాద వితరణ



**చురకలు, విలేఖరి, వెల్గటూర్,మే 15 :** జగిత్యాల జిల్లా వెల్గటూర్ మండలం కోటిలింగాల శ్రీ పార్వతి కోటేశ్వర స్వామి శైవ క్షేత్రంలో శుక్రవారం మాస శివరాత్రి పురస్కరించుకుని పంచామృతాలతో స్వామివారికి అభిషేకం, అన్నపూజ కార్యక్ర మం, పుష్పార్చన కార్యక్రమం నిర్వహించారు.అనంతరం గోపులపురం శ్రీనివాస్ ధర్మారం వాస్తవ్యులు భక్తులకు అన్న ప్రసాద వితరణ గావించారు. ఈ సందర్భంగా అన్న ప్రసాద దాతకు ఆలయ కమిటీ తరఫున స్వామివారి శేష వస్త్రంతో సత్కరించారు.. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ పుదరి రమేష్ ధర్మకర్త లు రాపాక రాయకోటు బుద్దె రవి అర్చకులు నాగరాజు శర్మ సంజీవ్ శర్మ అన్వేష్ శర్మ ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

## రాష్ట్ర మంత్రులను, ప్రభుత్వ సలహాదారుని కలిసిన జువ్వాడి నర్సింగరావు



**చురకలు ప్రతినిధి కోరుట్ల, మే 15 :** తెలంగాణ రాష్ట్ర వెలమ కార్పొరేషన్ చైర్మన్‌గా నియమితులైన సందర్భంగా కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగరావు రాష్ట్ర మంత్రులు దుద్దిళ్ల శ్రీధర్ బాబు, పొన్నం ప్రభాకర్ గౌడ్, అడ్లూరి లక్ష్మణ్ కుమార్‌లను అలాగే తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు వేణుగోపాల్ రావును మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా మంత్రులు, సలహాదారునికి జువ్వాడి నర్సింగరావు శాలువా కప్పి సన్మానించగా, మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ రాష్ట్ర వెలమ కార్పొరేషన్ చైర్మన్ జువ్వాడి నర్సింగరావును శాలువాతో సన్మానించి అభినందనలు తెలిపారు.

## బిజెపి ధర్మదీక్షను విజయవంతం చేయాలి



**చురకలు విలేకరి, ధర్మపురి, మే 15 :** బిజెపి ధర్మదీక్షను విజయవంతం చేయాలని బిజెపి ఎస్ఐఆర్ సెల్ జిల్లా కన్వీనర్ పుప్పాల శ్రీనివాస్ అన్నారు. ధర్మపురి పట్టణ బిజెపి పట్టణ కార్యవర్గ సమావేశం శుక్రవారం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన ఎస్ఐఆర్ జిల్లా కన్వీనర్ పుప్పాల శ్రీనివాస్ మాట్లాడుతూ రాబోయే రోజుల్లో తెలంగాణలో అధికారమే లక్ష్యంగా ప్రతి కార్యకర్త నాయకులు అందరూ పార్టీ కోసం పని చేయాలని, కేంద్ర ప్రభుత్వ పథకాలను ప్రజలందరికీ చేరే విధంగా పనిచేయాలని, ధర్మపురి పట్టణ ప్రజల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి పట్టణ ప్రజలందరికీ న్యాయం చేకూరేలా పోరాడాలని, రాబోయే రోజుల్లో చేసే కార్యచరణ వివరిస్తూ ఈ నెల 18న జిల్లా కేంద్రంలో కేంద్ర విద్యాలయ స్థలం కేటాయింపు పై తెలంగాణ ప్రభుత్వం పై ఎంపీ అరవింద్ చేసే నిరాహార దీక్షకై అందరూ తరలిరావాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో పట్టణ అధ్యక్షులు గాజు భాస్కర్, జిల్లా ప్రధాన కార్యదర్శి పిల్లి శ్రీనివాస్, బెజ్జారపు లవన్, సీనియర్ నాయకులు పోగుల గుండయ్య, బండారి లక్ష్మణ్, పల్లెర్ల సురేందర్ పట్టణ ప్రధాన కార్యదర్శి తిరుమందాస్ సత్యనారాయణ, సంగి మాధవ్, ఉపాధ్యక్షులు అప్పం మల్లేష్,వెలగందుల ప్రణీత్, సుంకు మధుసూదన్, కార్యదర్శులు ఠాగూర్ రాకేష్ కలకోట రాజు, కొండవీని శివ, కోశాధికారి సంగి రాజేష్, సోషల్ మీడియా కన్వీనర్ కాశెట్టి హరీష్, మరియు, బూతు అధ్యక్షులు, శక్తి కేంద్రం ఇన్చార్జులు, బిజెపి, బిజెవైఎం కార్యకర్తలు పాల్గొన్నారు.

# రోడ్లపై పశువులు వదిలితే కఠిన చర్యలు తప్పవు

**-మూడు ఆవులను తాటిపల్లి గోశాలకు తరలించిన అధికారులు**



**చురకలు విలేకరి,ధర్మపురి,మే 15 :** ధర్మపురి పట్టణంలో రోడ్లపై ఒంటరిగా తిరుగుతున్న పశువుల విషయంలో పోలీసులు, మున్సిపల్ అధికారులు ఇప్పటికే పలుమార్లు యజమానులకు హెచ్చరికలు జారీ చేసిన విషయం తెలిసిందే.ప్రజల భద్రత,రోడ్డు ప్రమాదాల నివారణ, పశువుల సంరక్షణ దృష్ట్యా ఆవులు, ఎద్దులు, బర్రెలను బయట వదలకుండా యజమానులు తమ ఇళ్ల వద్దనే కట్టివేసుకోవాలని సూచనలు ఇచ్చారు. ఈ నేపథ్యంలో చాలా మంది పశువుల యజమానులు బాధ్యతగా స్పందించి తమ పశువులను తీసుకెళ్లి జాగ్రత్తగా సంరక్షించుకున్నారు.అయితే కొంతమంది నిర్లక్ష్యంగా వ్యవహరించడంతో మూడు ఆవులు పట్టణంలోని ప్రధాన రహదారులపై స్వేచ్ఛగా తిరుగుతూ ప్రజలకు, వాహనదారులకు ఇబ్బందులు కలిగిస్తున్నట్లు గుర్తించారు. దీనిపై వెంటనే స్పందించిన ధర్మపురి పోలీసులు మరియు మున్సిపల్ సిబ్బంది సంయుక్తంగా చర్యలు చేపట్టి ఆ మూడు ఆవులను సురక్షితంగా తాటిపల్లి గోశాలకు తరలించారు.సంబంధిత పశువుల యజమానులపై చట్టపరమైన కేసులు నమోదు చేసి చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు.ప్రజల ప్రాణ భద్రతకు భంగం కలిగించే విధంగా పశువులను రోడ్లపై వదిలేయడం తీవ్రమైన నిర్లక్ష్యంగా పరిగణించబడుతుందన్నారు.ఇకపై కూడా రోడ్లపై ఎవరూ లేకుండా ఒంటరిగా పశువులు కనిపించిన పక్షంలో వాటిని స్వాధీనం చేసుకొని గోశాలలకు తరలించడంతో పాటు సంబంధిత యజమానులపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు.ధర్మపురి పట్టణ ప్రజలు, పశువుల యజమానులు పోలీసు మరియు మున్సిపల్ అధికారులకు సహకరించి పట్టణంలో శాంతి భద్రతలు, ట్రాఫిక్ నియంత్రణ మరియు పరిశుభ్రత పరిరక్షణలో భాగస్వాములు కావలసిన అవసరం ఉందన్నారు.

# పశువులు రాత్రి రోడ్ల పైకి వస్తే చర్యలు



**-జగిత్యాల పట్టణ సీఐ కరుణాకర్**

**చురకలు ప్రతినిధి, జగిత్యాల, మే 15 :** జగిత్యాల పట్టణంలో రాత్రి పశువులు రోడ్ల పైకి వస్తే చర్యలు తీసుకుంటామని జగిత్యాల పట్టణ సీఐ కరుణాకర్ హెచ్చరించారు. శుక్రవారం ప్రజలకు పోలీస్ శాఖ నుండి ముఖ్య సూచనలు చేశారు.జగిత్యాల పట్టణంలో యజమానులు లేకుండా రాత్రి పూట బయట సంచరిస్తున్న ఆవులు, ఎద్దులు, బర్రెల వంటి పశువుల వల్ల ట్రాఫిక్ సమస్యలు పెరిగిపోయిందని వాటి వలన ప్రజలకు ఇబ్బంది కలుగుతుందన్నారు. దీనివల్ల యజమానులు అప్రమత్తంగా ఉండాలని,ఇంటి ఆవరణలో నుండి బయటకు రాకుండా చూసుకోవాలని కోరారు.పశువుల యజమానులు తమ ఆవులు,ఎద్దులు, గేదెలను రాత్రి సమయంలో తప్పనిసరిగా తమ ఇళ్ల వద్ద లేదా భద్రమైన ప్రదేశాల్లో కట్టివేసుకోవాలన్నారు.ఎట్టి పరిస్థితుల్లోనూ రాత్రివేళ బయట రోడ్లపై లేదా ఖాళీ ప్రదేశాల్లో వదిలివేయరాదని, ఒకవేళ రాత్రిసమయంలో యజమానులు లేకుండా సంచరిస్తున్న పశువులు గుర్తించిన పక్షంలో వాటిని “స్ట్రే అనిమల్స్”గా గుర్తించి మున్సిపాలిటీ అధికారుల సహకారంతో ప్రభుత్వ అధీనంలోకి తీసుకునే చర్యలు చేపడతామన్నారు.ప్రజలు పోలీసు శాఖకు సహకరించి తమ పశువులను సంరక్షించుకోవడంతో పాటు అనుమానాస్పద వ్యక్తులు లేదా సంఘటనలు గమనించిన వెంటనే సమీప పోలీస్ స్టేషన్కు సమాచారం అందించాలని సీఐ కరుణాకర్ కోరారు.

## సింగిల్ యూజ్ ప్లాస్టిక్ వాడితే కఠిన చర్యలు



**-కోరుట్ల మున్సిపల్ కమిషనర్ శ్రీనివాసరావు**

**చురకలు ప్రతినిధి కోరుట్ల, మే 15 :** కోరుట్ల మున్సిపల్ కమిషనర్ శ్రీనివాసరావు ఆదేశాల మేరకు పట్టణంలోని బార్లు, పర్మిట్ రూములు, వైన్స్ దుకాణాల్లో శుక్రవారం ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా వినియోగిస్తున్న సింగిల్ యూజ్ ప్లాస్టిక్‌ను స్వాధీనం చేసుకుని రూ.17,300 జరిమానా విధించారు అలాగే వ్యాపారులకు అవగాహన కల్పించారు. ట్రేడ్ లైసెన్స్ రెన్యువల్ చేయని దుకాణదారులు వెంటనే లైసెన్స్ పునరుద్ధరించుకోవాలని అధికారులు సూచించారు. ఈ సందర్భంగా కమిషనర్ శ్రీనివాసరావు మాట్లాడుతూ సింగిల్ యూజ్ ప్లాస్టిక్‌ను పూర్తిస్థాయిలో నిషేధించాలని, నిబంధనలు ఉల్లంఘిస్తే భారీ జరిమానాలతో పాటు దుకాణాలు సీజ్ చేస్తామని హెచ్చరించారు. వ్యాపార కార్యకలాపాల ద్వారా వెలువడే చెత్తను తడి, పొడి, హానికర చెత్తగా వేరు చేసి మున్సిపల్ వాహనాలకు అందించాలని తెలిపారు. లేనిపక్షంలో ఎజెవీ-2019 చట్టం ప్రకారం జరిమానాలు విధిస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సానిటరీ ఇన్‌స్పెక్టర్లు రాజేంద్రప్రసాద్, అశోక్, రికార్డ్ అసిస్టెంట్ జగదీష్, ఎన్విరాన్‌మెంటల్ ఇంజనీర్ మహేష్, కోఆర్డినేటర్ హేమంత్, జవాన్లు విష్ణువర్ధన్, నితిన్ తదితర మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులు వేగవంతం చేయాలి



**-జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పి. చంద్రయ్య**

**చురకలు ప్రతినిధి, మంచిర్యాల, మే 15 :** నిరుపేదల సంక్షేమంలో భాగంగా ప్రభుత్వం చేపట్టిన ఇందిరమ్మ ఇండ్ల పథకంలో ఇండ్లు మంజూరైన లబ్ధిదారులు తమ ఇండ్ల నిర్మాణ పనులు వేగవంతం చేయాలని జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పి.చంద్రయ్య అన్నారు. శుక్రవారం జిల్లాలోని మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 32 వ డివిజన్ లో నిర్మాణంలో ఉన్న ఇందిరమ్మ ఇండ్ల పనుల పురోగతిని మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ అన్వేష్, మేయర్ ధర్ని మధుకర్ లతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం నిరుపేదలకు గూడు కల్పించే ఉద్దేశంతో ఇందిరమ్మ ఇండ్ల పథకం ద్వారా అర్హులైన లబ్ధిదారులకు ఇండ్లు కేటాయించడం జరిగిందని తెలిపారు. ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలు త్వరితగతిన పూర్తి చేయాలనితెలిపారు. పెండింగులో ఉన్న ఇళ్ల నిర్మాణాలకు సంబంధించి ఆలస్యానికి గల కారణాలపై లబ్ధిదారులతో మాట్లాడి ఆయా ఇండ్ల నిర్మాణాలు చేస్తున్న గుత్తేదారులను పిలిపించి త్వరగా పూర్తి చేయాలని సూచించారు. డివిజన్ లో పర్యటించి నెలకొన్న సమస్యల వివరాలను స్థానిక ప్రజలను అడిగి తెలుసుకుని పరిష్కరించే విధంగా అధికారుల సమన్వయంతో చర్యలు తీసుకుంటామని తెలిపారు.

# సమస్యల పరిష్కారానికి యాజమాన్యం గ్రీన్ సిగ్నల్ : ఏఐటీయూసీ

**-త్వరలోనే మెడికల్ బోర్డు నిర్వహణ**
**-337 మంది డిపెండెంట్లకు నియామక పత్రాలు**
**-ఏఐటీయూసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కొరిమి రాజ్‌కుమార్ వెల్లడి**



**చురకలు ప్రతినిధి,జయశంకర్ భూపాలపల్లి, మే 15 :** సింగరేణి కార్మికులు ఎదుర్కొంటున్న దీర్ఘకాలిక సమస్యల పరిష్కారానికి యాజమాన్యం సానుకూల హామీ ఇచ్చిందని సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ (ఏఐటీ యూసీ) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కొరిమి రాజ్‌కుమార్ తెలిపారు. శుక్రవారం రోజున భూపాలపల్లిలోని కొమరయ్య భవన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. కార్మికుల కోసం త్వరలోనే మెడికల్ బోర్డును నిర్వహించనున్నారు. పెండింగ్‌లో ఉన్న 337 మందికి పైగా డిపెండెంట్లకు త్వరలో నియామక పత్రాలు అందజేయనున్నారు. వేతన కోతలపై అండర్ గ్రౌండ్ అలవెన్సుల తగ్గింపును నిలిపివేయాలని, ఆసుపత్రి బిల్లుల పేరుతో వేతనాల నుంచి అదనపు కోతలు విధించకూడదని యాజమాన్యాన్ని కోరినట్లు తెలిపారు. పదోన్నతులు, వసతులు ఓవర్మెన్లకు పెండింగ్ ప్రమోషన్లు, అన్‌ఫిట్ అయిన మైనింగ్ సిబ్బందికి సూటబుల్ జాబ్స్ ఇచ్చేందుకు యాజమాన్యం అంగీకరించిందన్నారు. ఆదాయపు పన్ను రద్దు, మారుపేరు సమస్యలు, ఆధార్ వివరాల మార్పు ఉన్న వారికి సెల్ఫ్ డిక్లరేషన్ ద్వారా చికిత్స వంటి అంశాలపై సానుకూల నిర్ణయం తీసుకున్నట్లు వివరించారు. ఏఐటీయూసీ గుర్తింపు సంఘంగా ఉండి సమస్యలు పరిష్కరించడం లేదని ఇతర సంఘాలు చేస్తున్న విమర్శలను ఆయన తోసిపుచ్చారు. కార్మికుల పక్షాన నిరంతరం పోరాటాలు చేస్తున్నామని, రాబోయే రోజుల్లో అన్ని సంఘాలను కలుపుకొని మరిన్ని ఉద్యమాలు నిర్వహిస్తామని స్పష్టం చేశారు. ఈ సమావేశంలో ఏఐటీయూసీ నేతలు మోటపలుకుల రమేష్, మాతంగి రామచందర్, జి. శ్రీనివాస్, ఆసిఫ్ పాషా, తాళ్ల పోషం తదితరులు పాల్గొన్నారు.

# మంథని డివిజన్ ప్రెస్ క్లబ్ ఉపాధ్యక్షునిగా జబ్బార్ ఖాన్



**చురకలు ప్రతినిధి కమాన్‌పూర్, మే 15 :** పెద్దపల్లి జిల్లా మంథని డివిజన్ ప్రెస్ క్లబ్ ఉపాధ్యక్షునిగా కమాన్ పూర్ సీనియర్ జర్నలిస్ట్ జబ్బర్ ఖాన్ ను నియమించుకున్నారు. మంథని డివిజన్ ప్రెస్ క్లబ్లో సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా నూతన అధ్యక్షునిగా కొడారి మల్లేష్ యాదవ్,ప్రధాన కార్యదర్శిగా మహావాది సతీష్ కుమార్, గౌరవాధ్యక్షులుగా బొల్లవరం విజయానందరావు,వెల్మరెడ్డి శ్రీనివాస రెడ్డి, కోశాధికారిగా చేరాల రవీందర్, సహాయ కార్యదర్శులుగా చిప్ప రాజేష్, గిరివేణి రాకేష్, ప్రచార కార్యదర్శిగా చెలుకల యుగంధర్, కార్యవర్గ సభ్యులుగా కాశీపేట శ్రీకాంత్, నాంపల్లి శ్రీనివాస్, మాదేశి శ్రావణ్, ఆకుల రాజు, రామడుగు సాయి శ్రీనివాస్ ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా అధ్యక్షుడు కొడారి మల్లేష్ యాదవ్, ప్రధాన కార్యదర్శి మహావాది సతీష్ కుమార్ మాట్లాడుతూ.. సంవత్సర కాలంలో ఏర్పాటై అంచెలంచెలుగా ఎదుగుతున్న డివిజన్ ప్రెస్ క్లబ్ ఇదే స్థాయిలో మంథని, కమాన్‌పూర్, ముత్తారం మండలాల స్థాయిలో గొప్ప పేరుతో ముందుకు సాగాలని ఆకాంక్షించారు. సీనియర్ పాత్రికేయుడు అక్కల నారాయణ మాట్లాడుతూ నూతన కమిటీ పాత్రికేయులకు స్ఫూర్తిగా నిలవాలని కోరుకుంటున్నట్లు తెలిపారు. సంవత్సర కాలం క్రితం ఏర్పాటైన మంథని డివిజన్ మీడియా ప్రెస్ క్లబ్ సభ్యులందరి కృషితో ముందుకు సాగుతుందని తెలిపారు. ఒక సంవత్సరం సమయంలో కొన్ని పొరపాట్లు జరిగినా వాటిని అధిగమించి, గతంలో ఎదురైన ఆటుపోట్లు తట్టుకొని ఇకపై అలాంటి పరిస్థితులు మళ్లీ తలెత్తకుండా మెజారిటీ సభ్యుల అభిప్రాయాల మేరకు క్లబ్ సభ్యుల సంక్షేమం కోసం కృషి చేస్తామని పేర్కొన్నారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన కార్యవర్గాన్ని శాలువాలతో సన్మానించారు. కార్యక్రమంలో మెడగొని రాజమౌళి గౌడ్, మల్యాల దేవేందర్, అనుము వీరస్వామి, ఎగోలపు సంతోష్ గౌడ్, అమ్ము శ్రీనివాస్, కాసర్ల శంకర్, ఎండి సుభాన్, రావుల రాజ్‌కుమార్, మంథని లక్ష్మణ్, మాటేటి కుమార్, సడవలి, కాసు తిరుపతి యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# గ్రామాభివృద్ధికి నిధులిప్పించాలని కలెక్టర్‌కు సర్పంచ్ వినతి



**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డిపేట మే 15 :** గంభీరావుపేట గ్రామాభివృద్ధికి నిదులిప్పించాలని జిల్లా కలెక్టర్‌ను శుక్రవారం కలెక్టరేట్లో స్వయంగా కలిసి సర్పంచ్ మల్లుగారి పద్మ నర్సాగౌడ్ వినతిపత్రాలు అందజేశారు. కలెక్టర్ మేడమ్ సానుకూలంగా స్పందించి, సంబంధిత శాఖలకు వెంటనే పరిశీలించి అవసరమైన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు,. గ్రామంలో ఉన్న తాగునీటి సమస్యను పరిష్కరించేందుకు ప్రత్యేక ఆసక్తితో కొత్తగా బోర్లు మోటార్లు ఏర్పాటు చేయాలని అవసర మైన ప్రదేశాలలో ప్రజల సౌకర్యార్థం పబ్లిక్ టాయిలెట్లు నిర్మించేందుకు అనుమతులు నిధులు మంజూరు చేయాలని కోరారు. ప్రాథమిక పాఠశాలలో ఉన్న ప్రధాన సమస్యలైన తాగునీటి సౌకర్యం, కాంపౌండ్ వాల్ నిర్మాణం మరమ్మత్తు పనుల కోసం అవసరమైన చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. అలాగే,గంభీరావుపేట గ్రామ అభివృద్ధి పై ప్రత్యేక దృష్టి పెట్టి, గ్రామానికి మరిన్ని నిధులు కేటాయించాలని కలెక్టర్‌ను ప్రత్యేకంగా కోరారు.

# ఇందిరమ్మ చీరల పంపిణీ



**చురకలు ప్రతినిధి కమాన్‌పూర్ మే 15 :** ఎనిమిదవ కాలనీలో ఇందిరమ్మ చీరలను కార్పొరేటర్ దేవనపల్లి చక్రపాణి ఆధ్వర్యంలో శుక్రవారం పంపిణీ చేశారు. రామగుండం ఎమ్మెల్యే రాష్ట్ర గౌడ్ ఆదేశాల మేరకు రామగుండం కార్పొరేషన్ 18 వ డివిజన్ కార్పొరేటర్ చక్రపాణి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ఏర్పాటు చేసిన మహిళా ఆడపడుచులకు ఇందిరమ్మ చీరాలు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి , ఐటి శాఖ మంత్రి శ్రీధర్ బాబు పేదలకు అండగా నిలువలనే ముఖ్యమైన ఉద్దేశ్యంతో,ఇందిరాగాంధీ ఆశయ స్ఫూర్తి తో మహిళ ల ఆత్మగౌరవం కోసం నాణ్యమైన చీరలను మహిళామణులకు ఎంఎల్ఏ రాజ్ ఠాకూర్ మక్కన్ సింగ్ ఆదేశాల మేరకు అందించడం జరిగింది అని అన్నారు .ముఖ్య అతిథి గా కాలనీ పట్టణ అధ్యక్షుడు గుండెటి రాజేష్, వార్డ్ ఆఫీసర్ వడల సాహిత్య ఆధ్వర్యంలో అందించటం జరిగిందిఈ కార్యక్రమంలో ఆర్పీలు లు స్వప్న,మీన,నాగమణిలు, స్వప్న చక్రపాణి మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు మారం కుమార్ యాదవ్, బుర్ల సంపత్, ఓదెల కుమార్ లు మరియు మహిళా సంఘాల మహిళా సోదరీమణులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ప్రజాపాలన-ప్రగతి ప్రణాళికలో భాగంగా లైబ్రరీలో పుస్తక ప్రదర్శన



**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డిపేట, మే 15 :** ప్రజాపాలన-ప్రగతి ప్రణాళికలో భాగంగా నిర్వహించే ఎడ్యుకేషన్ వీక్‌ను పురస్కరించుకుని స్థానిక గ్రంథాలయంలో మండల విద్యాధికారి గాలిపల్లి కృష్ణహరి ఆధ్వర్యంలో లైబ్రరీ డేను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విజ్ఞానం కోసం పుస్తక పఠనం ఎంతగానో ఉపయోగపడుతుందని,అన్ని రకాల పోటీ పరీక్షలకు అవసరమైన పుస్తకాలు లైబ్రరీలో అందుబాటులో ఉన్నట్లు తెలిపారు. సెల్‌ఫోన్, టీవీలతో యువకులు,విద్యార్థులు కాలం గడపకుండా విజ్ఞానం పెంచుకునేందుకు రోజుకు కనీసం ఓ గంట సేపు లైబ్రరీలో పుస్తకాలు చదవాలని సూచించారు. ఇందులో భాగంగా నిర్వహించిన పుస్తక ప్రదర్శనలో పలువురు ఉపాధ్యాయులు, విద్యార్థులు పోటీపరీక్షలు,విజ్ఞానాన్ని నింపే పుస్తకాలు,కథల పుస్తకాలను పరిశీలించారు. ఇక్కడ ప్రభుత్వ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు మనోహరాచారి,ఉపాధ్యాయులు స్వామిగౌడ్,గ్రంథాలయ నిర్వాహకురాలు రేసు నర్సమ్మ, విద్యార్థులు ఉన్నారు.

## మున్సిపల్‌కార్యాలయం ముందు బైఠాయించిన రెండో దళితబంధు బాధితులు



**చురకలు విలేఖరి వీణవంక మే 15 :** జమ్మికుంట పట్టణ పరిధిలోని కొత్త మున్సిపల్ కార్యాలయం ముందు బైఠాయించిన రెండో విడత దళిత బంధు బాధితులు స్పందించిన మున్సిపల్ చైర్మన్ మొలుగు ప్రశాంత్ కుమార్ ఈ సందర్భంగా మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం మాజీ సీఎం కేసీఆర్ ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన దళిత బంధు పథకం కొందరికి 2వ విడత అందాలని సంబంధిత అధికారులతో దళిత బంధు అందరికీ అందేలా చూస్తామని తెలిపారు. వినతి పత్రం అందజేశారు. వైస్ చైర్మన్ ముంతాజ్ అలీ జావేద్,కాన్సిలర్స్ చింతల శ్రీనివాస్,చంద రాజు,లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

## గ్రంథాలయ దినోత్సవ నిర్వహణ



**చురకలు విలేకరి ఇబ్రహీంపట్నం మే (15) :** ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో భాగంగా జగిత్యాల జిల్లా ఇబ్రహీంపట్నం మండల విద్యాశాఖ ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని గ్రంథాలయంలో లైబ్రరియన్ శంకర్ ఆధ్వర్యంలో శుక్రవారం గ్రంథాలయ దినోత్సవం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా లైబ్రేరియన్ మాట్లాడుతూ విద్యార్థులకు, ప్రజలకు లైబ్రరీలో ఉన్న దినపత్రికలను,వార పత్రికలను,కథల పుస్తకాలను,నీతి పుస్తకాలను మహానుభావుల జీవిత చరిత్రలను చదువుకోవడానికి అందుబాటులో ఉంచడంలైబ్రరియన్ అన్నారు. ఈకార్యక్రమంలో సిఆర్పి రవీందర్,ఐఆర్పి శ్రీకాంత్,ఎంఐఎస్ కార్తిక్,కంప్యూటర్ ఆపరేటర్ అశోక్ తదితరులు పాల్గొన్నారు.

# ఆరు లక్షల విలువ గల గంజాయి స్వాధీనం

**-రామగుండం సీఐ కృష్ణకుమార్,ఎస్సై ఉదయ్ కుమార్**
**-గంజాయిని స్వాధీనం చేసుకున్న రామగుండం సిఐ కృష్ణకుమార్, ఎన్ టి పి సి ఎస్ ఐ ఉదయ్ కిరణ్ ను అభినందించిన- పెద్దపల్లి డిసిపి బి రామ్ రెడ్డి**



**చురకలు ప్రతినిధి కమాన్‌పూర్ (అంతర్గాం) మే 15 :** పెద్దపల్లి జిల్లా రామగుండం మండలం పోలీసు వారు రామ గుండం సర్కిల్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ కృష్ణ కుమార్, ఎస్ఐ ఉదయ్ కిరణ్ సుమారు 6 లక్షల విలువ గల గంజాయిని బాధితుల నుండి పట్టుకోవడం జరిగింది. సందర్భంగా ఎన్టిపిసి పోలీస్ స్టేషన్ పరిధిలో పోలీసులు నమ్మదగిన సమాచారం మేరకు భారీ మొత్తంలో గంజాయి స్వాధీనం చేసుకొని ఐదుగురు నిందితులను అదుపులోకి తీసుకున్నారు.పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం, ఒడిశా రాష్ట్రం నుండి హైదరాబాద్‌కు అక్రమంగా గంజాయి తరలిస్తున్నారనే సమాచారంతో ఎన్టీపీసీ మెటీరియల్ గేట్ దగ్గర్లో తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా తెలుపు రంగు మారుతి సుజుకి సెలెరియొ వి ఎక్స్ ఐ కారు నెం. ఓడి 34 బి 6643 ను ఆపి తనిఖీ చేయగా కార్ డిక్కీ స్టెప్నీ మ్యాట్ క్రింది గంజాయి ప్యాకెట్లను దాచి ఉంచి దాని పై విమలు బ్యాగ్ కప్పబడి దాచిపెట్టిన 12 కిలోల గంజాయి గుర్తించారు. అనంతరం నిందితులను విచారించగా ఒడిశా రాష్ట్రంలోని చిత్రకొండ ప్రాంతం నుండి గంజాయిని కొనుగోలు చేసి హైదరాబాద్‌లో విక్రయించేందుకు తీసుకెళ్తున్నట్లు అంగీకరించారు.

**నిందితుల వివరాలు**

రాజేష్ కుమార్ నాయక్ (35సం), బలిమెల గ్రామం, మల్కాంగిరి జిల్లా, ఒడిశా రాష్ట్రం,ఎస్ కే బషీర్ (34సం), బలిమెల గ్రామం, మల్కాంగిరి జిల్లా, ఒడిశా రాష్ట్రం,చైతన్య మాడి (41సం), తేంతులిగూడ గ్రామం, మల్కాంగిరి జిల్లా, ఒడిశా రాష్ట్రం,గౌతమ్ రాయ్ (28సం), ఎంవీ -123 గ్రామం, మల్కాంగిరి జిల్లా, ఒడిశా రాష్ట్రం,సిద్దార్థ రంజన్ దాస్ (34సం), బలిమెల గ్రామం, మల్కాంగిరి జిల్లా, ఒడిశా రాష్ట్రం,సీజ్ చేసిన వస్తువులు-12 కిలోల గంజాయి, మారుతి సుజుకి సెలెరియో విఎక్స్ఐ కారు నెం. OD34 B 6643, 3-మొబైల్ ఫోన్ లు ఈ కేసులో గంజాయి ని పై వ్యక్తులకు వెంకటి ప్రస్తుతం పరారీలో ఉన్నాడని, అతని కోసం పోలీసులు గాలింపు చర్యలు చేపట్టినట్లు తెలిపారు.స్వాధీనం చేసుకున్న గంజాయి విలువ సుమారు రూపాయలు .6,00,000/-లక్షలు ఉంటుందని పోలీసులు తెలిపారు. నిందితులపై ఎన్ డి పి ఎస్ యాక్ట్ ప్రకారం కేసు నమోదు చేసి దర్యాప్తు కొనసాగిస్తున్నట్లు వెల్లడించారు. గంజాయి అక్రమ రవాణాను అడ్డుకొని, ప్రతిభ కనబరచి నిందితులను పట్టుకున్న రామగుండం సర్కిల్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ కృష్ణ కుమార్, ఎన్టిపిసి సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ టి. ఉదయ్ కిరణ్,పోలీస్ సిబ్బందిని పెద్దపల్లి డీసీపీ బి. రామ్‌రెడ్డి ప్రత్యేకంగా అభినందించారు. అలాగే విధి నిర్వహణలో అప్రమత్తంగా వ్యవహరించి అక్రమ రవాణాపై కట్టడి చర్యలు చేపట్టాలనిపెద్దపల్లి డీసీపీ బి.రాంరెడ్డి సూచించారు. ఈ కార్యక్రమం లో పెద్దపల్లి డీసీపీ బి. రాంరెడ్డి,ఏసీపీ మడత రమేష్, సీఐ కృష్ణ కుమార్, ఎస్సై ఉదయ్ కుమార్,పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# డెంగ్యూ వ్యాధి నివారణకు సమిష్టిగా కృషి చేయాలి

**-కలెక్టర్ కుమార్ దీపక్**



**చురకలు ప్రతినిధి, మంచిర్యాల, మే 15 :** జిల్లాలో డెంగ్యూ వ్యాధి నివారణకు సమిష్టిగా కృషి చేయాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. ఈ నెల 16వ తేదీన జాతీయ డెంగ్యూ దినోత్సవాన్ని పురస్కరించుకుని శుక్ర వారం జిల్లాలోని నస్పూర్‌లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలోని కలెక్టర్ ఛాంబర్ లో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డా. ఎస్. అనిత, మంచిర్యాల ఆర్డీఓ శ్రీనివాస్ రావు, జిల్లా మాస్ మీడియా అధికారి వెంకటేశ్వర్, అధికారులతో కలిసి డెంగ్యూ నివారణపై గోడప్రతులు, కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ కీటక జనిత వ్యాధుల నిర్మూలన కోసం ముందస్తు చర్యలు చేపట్టాలని, ఎండా కాలం నుండి వర్షాకాలం ప్రారంభ మయ్యే సమయంలో వాతావరణంలో దోమల ద్వారా వచ్చే వ్యాధులను అరికట్టేందుకు చర్యలు చేపట్టాలని తెలిపారు.దోమల ద్వారా మలేరియా, ఫైలేరియా,డెంగ్యూ,చికెన్ గునియా, జికా వ్యాధులు వ్యాపిస్తాయని, పరిసరాల శుభ్రతతో పాటు వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలని తెలిపారు. డెంగ్యూ జ్వరము ఎముకలు, కండరాలు , కీళ్ల నొప్పులతో కూడిన తీవ్ర జ్వరము అకస్మాత్తుగా వస్తుందని, కళ్ళలో నొప్పి, శరీరంపై చిన్నపాటి దద్దుర్లు కనిపిస్తా యని తెలిపారు.అన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో పరీక్ష చేయించుకోవడానికి రాపిడ్ డయాగ్నొస్టిక్ కిట్లు అందుబాటు లో ఉన్నాయని,జిల్లాలో తెలంగాణ డయాగ్నొస్టిక్,జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిలో ఎలిసా టెస్ట్ అందుబాటులో ఉందని, ప్రజలు ఎలాంటి భయాందోళన చెంద వలసిన అవసరం లేదని తెలిపారు. దోమల నివారణలో భాగంగా వారానికి ఒకసారి డ్రైడే పాటించాలని, ఇంటి ఆవరణలో నీటి నిల్వలు లేకుండా చూడాలని, మురుగు కాలువలలో చెత్తా చెదారం తొలగించాలని తెలిపారు. గ్రామపంచాయతీలు, మున్సిపాలిటీలలో తగు చర్యలు చేపట్టాలని, వైద్య ఆరోగ్యశాఖ అధికారులు సంబంధిత శాఖల సమన్వయంతో పని చేస్తూ జిల్లాలో వ్యాధులు ప్రబలకుండా చర్యలు చేపట్టాలని తెలిపారు . ప్రజలందరూ ఈ కార్యక్రమంలో భాగస్వామ్యం కావాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో మలేరియా టెక్నికల్ సూపర్వైజర్ రవి కిరణ్, సిబ్బంది పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాద బాధితులను పరామర్శించిన “కొండూరి”

**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డిపేట మే 15 :** గంభీరావుపేట మండలం గజ సింగవరం బస్టాండ్‌లో శుక్రవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో గాయపడి న బాధితులను నాఫ్స్కాబ్ మాజీ చైర్మన్ కొండూరు రవీందర్‌రావు పరామర్శించారు.గాయపడిన గోరంటాల గ్రామశాఖ అధ్యక్షులు తల్లి ప్రమాదవ షత్తు గాయపడి ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలోని అశ్విని హాస్పిటల్‌లో చికిత్స పొందుతుంది.ఎల్లారెడ్డిపేట పట్టణ బిఆర్ఎస్ పార్టీ నాయకులు రేసు జగన్ అనారోగ్యానికి గురై చికిత్స పొందు తున్నాడు.ఈ విషయం తెలుసుకొన్న రాజన్న సిరిసిల్ల బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు తోట ఆగయ్య మాజీ జెడ్పిటిసి చీటి లక్ష్మణ్‌రావు,ఎల్లారెడ్డిపేట సర్పంచ్ ఎనుగందుల నర్సింలు, ఉపసర్పంచ్ బందారపు బాల్ రెడ్డి, పట్టణ అధ్యక్షులు ఎడ్ల సందీప్ లు ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలో చికిత్స పొందుతున్న వారిని వారు పరామర్శిం చారు వారికి మెరుగైన వైద్యం అందించాలని డాక్టర్ జి సత్యనారాయణ స్వామిని డాక్టర్ అభినయ్‌ని వారు కోరారు.



## రైతులకు గన్ని సంచులను
# అందుబాటులో ఉంచాలి



**-ధాన్యం కొనుగోళ్లను వేగవంతంగా పూర్తి చేయాలి**
**-మాజీ మంత్రి టి.జీవన్ రెడ్డి**

**చురకలు విలేకరి, బీర్పూర్, మే 15 :** రైతులకు గన్ని సంచులను అందు బాటులో ఉంచాలని,ధాన్యం కొనుగోళ్ల ను వేగవంతంగా పూర్తి చేయాలని మాజీ మంత్రి టి.జీవన్ రెడ్డి అన్నారు. బీర్పూర్ మండలంలోని బీర్పూర్, తుంగూరు గ్రామాలలో మొక్కజొన్న,వడ్ల కొనుగోలు కేంద్రాలను పరిశీలించారు. తూకంలో జాప్యం లారీల కొరతపై జీవన్ రెడ్డి అధికారులతో మాట్లాడి సమస్యను త్వరగా పరిష్కరించాలని సూచించారు. లారీ ట్రాన్స్ పోర్ట్ వారితో మాట్లాడుతూ కొనుగోలు కేంద్రాలలో 40శాతం కూడా ధాన్యం తూకం కాలేదని, లారీలతో పాటు హామాలి సమస్య ధాన్యం తూకం లేక అమాలికి పని లేక వారు ఉండటం లేదని పేర్కొన్నారు. అధికారులు పర్యవేక్షించి కొనుగోలు కేంద్రాలు ఉన్న సమస్యలను పరిష్కరించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిపి మసర్తి రమేష్, నాయకులు మల్లారెడ్డి, సుభాష్, జితేందర్, రైతులు పాల్గొన్నారు.

## ఖుర్బానీ జంతువుల రవాణాకు
# భద్రత కల్పించాలి

**-దాడులకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలి**
**-కోరుట్ల ఎంఐఎం విజ్ఞప్తి**







**చురకలు ప్రతినిధి కోరుట్ల, మే 15 :** బక్రీద్ పండుగ సందర్భంగా ఖుర్బానీ కోసం చట్టబద్ధంగా తరలించే జంతువుల రవాణాకు పూర్తి భద్రత కల్పించి, అడ్డుకుని దాడులకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరుతూ కోరుట్ల ఎంఐఎం నాయకులు శుక్రవారం పోలీసులకు వినతిపత్రం సమర్పించారు.ఈ నెల 28న బక్రీద్ పండుగ జరగనున్న నేపథ్యంలో ముస్లిం లు సంప్రదాయం ప్రకారం ఖుర్బానీ నిర్వహించేందుకు అనుమతించబడిన బఫెలో ఎద్దులు, మేకలు, గొర్రెలను రవాణా చేస్తారని తెలిపారు. ఖుర్బానీ మాంసాన్ని బీదలకు, బంధుమిత్రులకు పంచడం శతాబ్దాలుగా కొనసాగుతున్న ఆచారమని పేర్కొన్నారు.ప్రతి సంవత్సరం బక్రీద్ సందర్భంగా కోరుట్ల పట్టణం, పరిసర గ్రామాల్లో ఖుర్బానీ కోసం తరలించే జంతువులను కొందరు అడ్డుకోవడం, ముస్లింలపై దాడులకు పాల్పడడం జరుగుతోందని ఆందోళన వ్యక్తం చేశారు. చట్టబద్ధంగా అనుమతించబడిన జంతువులనే ఖుర్బానీ కోసం వినియోగిస్తున్నప్పటికీ కొందరు చట్టాన్ని తమ చేతుల్లోకి తీసుకుంటున్నారని ఆరోపించారు. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా ముందస్తు చర్యలు తీసుకుని, ఖుర్బానీ జంతువుల రవాణా సమయంలో పోలీసు బందోబస్తు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. అలాగే స్లాటర్ హౌస్ పరిసరాల్లో మున్సిపాలిటీ ద్వారా శుభ్రత చర్యలు చేపట్టాలని కోరారు. ఈ కార్యక్రమంలో కోరుట్ల ఎంఐఎం పార్టీ అధ్యక్షుడు ఎండి రఫీ, ప్రధాన కార్యదర్శి వాజిద్, నాయకులు రషీద్, రహీల్, చంద్ సమీర్ తదితరులు పాల్గొన్నారు.

## యుడిఐడి సర్టిఫికేట్ క్యాంపు సందర్శన



**చురకలు విలేకరి, జగిత్యాల, మే 15 :** జగిత్యాల జిల్లా కేంద్రంలో జరుగుతున్న దివ్యాంగుల సదరం /యుడిఐడి సర్టిఫికేట్ క్యాంపుకు జిల్లా దివ్యాంగుల కమిటీ నాయకులు శుక్రవారం సందర్శించారు. సదరం క్యాంపు జరుగుతున్న విధానం మరియు క్యాంపుకు వచ్చిన దివ్యాంగులకు ఏర్పాటుచేసిన సౌకర్యాలపై అలాగే యూడిఏడి సర్టిఫికెట్ జారీ చేసే ప్రక్రియలో జిల్లా దివ్యాంగులు ఎదుర్కొంటున్న సమస్యల గురించి జిల్లా ఆర్ఎంవో గీతిక, యుడిఐడి ఇంచార్జ్ కుమార్ గార్లకు దృష్టికి తీసుకెళ్లారు. త్వరలో జిల్లా డిఆర్డిఓ అధికారుల సమన్వయంతో యుడిఐడి, ఇతర సమస్యలను పరిష్కరించే విధంగా చూస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా దివ్యాంగ కమిటీ సభ్యులు అబ్దుల్ అజీజ్, జిల్లా దివ్యాంగ నాయకులు అజ్గర్ మహమ్మద్ ఖాన్ పాల్గొన్నారు.

## రైతులముంగిట్లో శాస్త్రవేత్తలు కార్యక్రమం



**చురకలు విలేకరి, బీర్పూర్, మే 15 :** బీర్ పూర్ మండలంలోని మంగేళ రైతు వేదికలో శుక్రవారం రైతుల ముంగిట్లో శాస్త్రవేత్తలు కార్యక్రమంలో భాగంగా పలు వ్యవసాయ పద్ధతులపై వ్యవసాయ అధికారులు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వ్యవసాయ శాస్త్రవేత్త డా.భవ్య మాట్లాడుతూ రైతులకు మట్టి పరీక్షల అవశ్యకత, మట్టి నమూనాల సేకరణ విధానం, భూసార పరీక్షల ఆధారంగా ఎరువుల సిఫారసు మరియు యూరియాని సిఫరాసు మేరకు వాడటం, రసాయన ఎరువుల వాడకాన్ని తగ్గించడం, పంట మార్పిడి వల్ల కలిగే ప్రయోజనాలు, మార్కెట్ లో గిరాకీ ఉన్న సన్న రకం వరి రకాలు పండించడం, సేంద్రియ వ్యవసాయం యొక్క ప్రాముఖ్యత, సాగు నీటి యాజమాన్యం పైన అవగాహన కల్పించారు. పచ్చి రొట్ట పైర్లు సాగు చేసుకోవాలని, పంట అవశేషాలు కాల్చకుండా భూమిలోకలియ దున్నే పద్దతుల గురించి రైతులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ బన్న సతీష్, ఉప సర్పంచ్ వీరేశం, వ్యవసాయ అధికారులు తిరుపతి, వినోద్, హెచ్ఐవో రాజేష్, ఆయిల్ ఫామ్ ఇన్చార్జి రాజేష్, గ్రామ రైతులు పాల్గొన్నారు.

## మున్సిపల్ కోఆప్షన్ సభ్యుల ఎన్నిక



**చురకలు విలేకరి, ధర్మపురి, మే 15 :** ధర్మపురి పురపాలక సంఘ కార్యాలయంలో చైర్ పర్సన్ వేముల నాగలక్ష్మీ అధ్యక్షతన శుక్రవారం మున్సిపల్ కార్యవర్గ సమావేశాన్ని నిర్వహించి కో-ఆప్షన్ సభ్యులను ఎన్నుకున్నారు. కో-ఆప్షన్ ఎన్నిక నిర్వహించగా, స్పెషల్ నాలెడ్జ్ కోటాలో మహిళా కోటాలో ఆశెట్టి మమత, జనరల్ కోటాలో గరిగే అరుణ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. మైనారిటీ కోటాలో మహిళా కోటాలో మొహ్మద్ నఫీజ్ సుల్తానా, జనరల్ కోటాలో షౌకత్ పాషా ఏకగ్రీవంగా సభ్యులు ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా ఎన్నికైన సభ్యులకు చైర్ పర్సన్ వేముల నాగలక్ష్మీ, కమిషనర్ మామిళ్ల శ్రీనివాస్ రావు, వైస్ చైర్ పర్సన్ ఇందారపు రామన్న శుభాకాంక్షలు తెలిపారు. ఈ సమావేశంలో కౌన్సిల్ సభ్యులు సంఘనబట్ల సంతోషి,జక్కు పద్మ, చిపిరిశెట్టి రాజేష్,ఒజ్జల లక్ష్మణ్, వంకుడొతు విజయ్ బాబు, చుక్క సంధ్య,వేణుగోపాల్,సంగి ఆనంద్,జింజరికాని సువర్ణ, పవన్, టౌన్ ప్లానింగ్ ఆఫీసర్ కే శ్రీనివాస్, మేనేజర్ బాలే గంగాధర్ పాల్గొన్నారు.

### జాతీయ స్థాయిలో కరీంనగర్ పోలీస్ కీర్తిని

# చాటిన హుజురాబాద్ ఏసీపీ మాధవి



**చురకలు క్రైమ్ ప్రతినిధి, కరీంనగర్, మే 15 :** ఉత్తరప్రదేశ్‌లోని లక్నో నగరంలో ఈనెల 9వ తేదీ నుండి 13వ తేదీ వరకు అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహించిన "అఖిల భారత పోలీస్ క్రీడా పోటీలు" లో కరీంనగర్ జిల్లా, హుజూరాబాద్ ఏసీపీ వి.మాధవి అద్భుత ప్రదర్శనతో రాణించి ఘన విజయం సాధించారు.దేశవ్యాప్తంగా వివిధ రాష్ట్రాల నుండి వచ్చిన గట్టి పోటీని తట్టుకొని, టేబుల్ టెన్నిస్ మరియు బ్యాడ్మింటన్ విభాగాల్లో ఆమె ఏకంగా నాలుగు పతకాలను కైవసం చేసుకుని రాష్ట్రపోలీస్ శాఖకు, కరీంనగర్ కమిషనరేట్‌కు తీరని కీర్తిని తెచ్చిపెట్టారు.

**హుజూరాబాద్ ఏసీపీ మాధవి సాధించిన పతకాల వివరాలు క్రింది విధంగా ఉన్నాయి :**

**టేబుల్ టెన్నిస్ విభాగం :** మిక్స్‌డ్ డబుల్స్ పోటీలలో అత్యంత ప్రతిభను కనబరిచి రజత పతకం సాధించారు. మిక్స్‌డ్ డబుల్స్ పోటీలలో గట్టి పోటీనిచ్చి కాంస్య పతకం కైవసం చేసుకున్నారు. **ఎన్.జి.ఓ.విభాగం** : మిక్స్‌డ్ డబుల్స్ విభాగంలో రాణించి కాంస్య పతకం) సొంతం చేసుకున్నారు.

**బ్యాడ్మింటన్ విభాగం :** మిక్స్‌డ్ డబుల్స్ పోటీలలో అద్భుత ఆటతీరుతో కాంస్య పతకం సాధించారు. **పోలీస్ ఉన్నతాధికారుల ఘన అభినందనలు :**జాతీయ స్థాయిలో ఒకే క్రీడా పోటీలలో టేబుల్ టెన్నిస్, బ్యాడ్మింటన్ వంటి భిన్నమైన విభాగాల్లో నాలుగు పతకాలు సాధించి, సరికొత్తరికార్డు సృష్టించిన హుజూరాబాద్ ఏసీపీ మాధవి పోలీస్ కమీషనర్ గౌష్ ఆలం మరియు సహచర అధికారులు ఘనంగా అభినందించారు.విధి నిర్వహణలో ఎంతో బిజీగా ఉంటూనే, క్రీడల పట్ల మక్కువతో కఠోర శ్రమకోర్చి జాతీయ స్థాయిలో పతకాలు సాధించడం అందరికీ ఎంతో స్ఫూర్తిదాయకమని కొనియాడారు.

# వినియోగదారుల సేవలో ఎప్పుడు ముందుంటాం

**-అంబుజా గ్యాస్ ఏజెన్సీస్ మేనేజింగ్ డైరెక్టర్ పివి మదన్ మోహన్ రావు**

**-హుజరాబాద్‌లో ఘనంగా అంబుజా 37వ వార్షికోత్సవం**




**చురకలు ప్రతినిధి హుజూరాబాద్ మే 15 :** గత 37 ఏళ్లుగా హుజూరాబాద్ ప్రాంతంలో గ్యాస్ వినియోగదారులు చూపించిన ఆదరాభిమానాలు మరిచిపోలేనివని, ఇంతింతై వటుడింతై అన్నట్టుగా తన సంస్థ ఎదిగిందని స్థానిక అంబుజా ఇండేన్ గ్యాస్ ఏజెన్సీస్ మేనేజింగ్ డైరెక్టర్ పివి మదన్మోహన్రావు అన్నారు. శుక్రవారం ఏజెన్సీ 37వ వార్షికోత్సవం జరిగింది. ఈ సందర్భంగా సిబ్బంది, వినియోగదారులతో కలిసి కేక్ ను కట్ చేశారు. అనంతరం మొదటి నుండి వినియోగదారులుగా ఉన్న పలు కుటుంబాలను సందర్శించి వారిని సన్మానించారు. ఈ సందర్భంగా మదన్ మోహన్ రావు మాట్లాడుతూ.. వినియోగదారులతో అంబుజా కు సుదీర్ఘ అనుబంధం ఉందని గుర్తు చేసుకున్నారు.గ్యాస్ ఏజెన్సీ ప్రారంభించిన నాటి నుండి నేటి వరకు వినియోగదారులు అందించిన సహకారం మరువలేనిదని, కష్టమర్లే మాకు దేవుళ్ళని ఆయన ఉద్వేగంగా అన్నారు. ప్రారంభంలో పదుల సంఖ్యలో కనెక్షన్లు ఉండేవని కానీ నేడు వేల సంఖ్యకు చేరుకున్నాయని,డివిజన్లోని అన్ని గ్రామాలకు తమ సేవలో అందాయని, కాలక్రమంగా గ్యాస్ వినియోగం పెరిగిందని ప్రతి ఇంటికి గ్యాస్ వచ్చిందని గుర్తు చేశారు. గతంలో ఈ ప్రాంతంలో ఇదొక్కటే ఏజెన్సీ ఉండేదని, ఏజెన్సీ పై ఒత్తిడి కూడా అధికంగా ఉండేదని, అయినప్పటికీ ఎలాంటి ఇబ్బందులు లేకుండా గ్యాస్ రీఫిల్స్ సరఫరా చేశామని,కాలక్రమంలో మరికొన్ని ఏజెన్సీలు వచ్చినప్పటికీ నేటికీ నిబద్ధతతో అంకిత భావంతో వినియోగదారుల ఆశలు వమ్ము చేయకుండా నిరంతరం సేవలందిస్తున్నామని అన్నారు.గతంలో ల్యాండ్ ఫోన్ ద్వారా గ్యాస్ బుకింగ్ ఉండేదని,కానీ కాలక్రమంలో ఆన్లైన్ ద్వారా సేవలు అందుతున్నాయని తెలిపారు.కరోనా,ఇజ్రాయిల్ ఇరాన్ యుద్ధం వంటి సంక్షోభ పరిస్థితుల లోనూ వినియోగదారులకు ఎలాంటి ఇబ్బందులు కాకుండా గ్యాస్ సరఫరా చేసామని ఇది తమకు ఎంతో సంతృప్తిని ఇస్తుందని అన్నారు.హుజురాబాద్ ప్రాంత వినియోగదారులు తమను ఒక కుటుంబ సభ్యుడిగా ఆదరించారని ఇది మరిచిపోలేనిదని అన్నారు.వేరే ప్రాంతాల్లో ఎక్కడ గ్యాస్ ఏజెన్సీకి వినియోగదారులకు ఇంత గొప్పగా సంబంధాలు ఉండవని ఇది తన పూర్వజన్మ సుకృతం అని, పెద్దల ఆశీర్వచనమని తనకు ఇది భావోద్వేగాన్ని కలిగిస్తోందని అన్నారు. తనతోపాటు మేనేజర్ ఈదులకంటి దేవేందర్ రెడ్డి, సిబ్బంది సహకారంతోనే గ్యాస్ ఏజెన్సీ సక్సెస్ సాధ్యమైందని, భవిష్యత్తులను వినియోగదారులు తమకు సహకరించాలని,వారికి ఎలాంటి సేవలైన అందించేందుకు తాము ఎప్పుడు సిద్ధంగా ఉంటామని స్పష్టం చేశారు. వినియోగదారుల భద్రత, గ్యాస్ ప్రమాదాల నివారణ లక్ష్యంగా పని చేస్తున్నామన్నారు. ఎక్కడ గ్యాస్ లీకేజీ సమస్య ఉన్న వెంటనే తమ సిబ్బంది స్పందిస్తారని తెలిపారు.గ్యాస్ సరఫరాలో జాప్యాన్ని ఎప్పటికప్పుడు నివారిస్తున్నామని అన్నారు. వినియోగదారులైన న్యాయవాదులు కంకణాల విజయా రెడ్డి - భగవాన్ రెడ్డి,విశ్రాంత ఉపాధ్యాయుడు మనోహర్ స్వామి, కరాటే మాస్టర్ ఐ వి నరేష్, వ్యాపారవేత్తలు గోలి దివాకర్,కటకం రాజన్న,గృహిణులు బత్తుల వెంకట లక్ష్మి, రాచపల్లి రేణుక, ఇలాసాగరం సుమలత లను వారి ఇళ్లకువెళ్లి ఘనంగా సన్మానించారు .ఈ కార్యక్రమంలో కంప్యూటర్ ఆపరేటర్లు పవన్,శరత్,భరత్,భరత్ రెడ్డి, గోదాం కీపర్ ప్రభు, సిబ్బంది సురేష్, కమలాకర్ చిరంజీవి అనిల్ సాగర్,నరసయ్య,దామోదర్, సింగాపురం సురేష్, రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

# నేరాల నియంత్రణ ధ్యేయంగా పనిచేస్తున్నాం

**-బెల్లంపల్లి వన్ టౌన్ సిఐ శ్రీనివాసరావు**



**చురకలు ప్రతినిధి, మంచిర్యాల, మే 15 :** నేరాల నిర్మూలనే ధ్యేయంగా పనిచేస్తున్నామని బెల్లంపల్లి వన్ టౌన్ సిఐ శ్రీనివాసరావు తెలిపారు. ప్రజల రక్షణ, భద్రతే పోలీసు శాఖ ప్రధమ కర్తవ్యం అన్నారు. శాంతి భద్రతలను అదుపులో ఉంచేందుకు నిత్యం కృషి చేస్తున్నామని ఆయన తెలిపారు. శుక్రవారం ఉదయం బెల్లంపల్లి వన్ టౌన్ పరిధిలోని బెల్లంపల్లి బస్తి లో కమ్యూనిటీ కాంటాక్ట్ ప్రోగ్రాం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా బస్తీలోని అనుమానిత ప్రాంతాలను పోలీసుల తో తనిఖీ చేశారు. కొత్తగా వచ్చిన వ్యక్తుల వివరాలను సేకరించారు.సరైన ధ్రువ పత్రాలు లేని 50 ద్విచక్ర వాహనాలు, 06 ఆటోలను సీజ్ చేశారు. ప్రజల భాగస్వామ్యంతో సంపూర్ణ నేర నిర్మూలన సాధ్యమని, బస్తీలో అపరిచిత వ్యక్తులు, నేర చరిత్ర కలిగిన వారు ఆశ్రయం పొందుతున్నట్లు అనుమానం వస్తే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని కోరారు.యువత గంజాయి, డ్రగ్స్, మత్తు పదార్థాలకు బానిసై తమ భవిష్యత్తును నాశనం చేసుకోవద్దని కోరారు. చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.బస్తీలో స్వీయ రక్షణ కోసం సీసీ కెమెరాలను ఏర్పాటు చేసుకోవాలన్నారు. ఇందుకు పోలీసుల నుండి పూర్తి సహకారం అందిస్తామని తెలిపారు. వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించి డ్రైవింగ్ లైసెన్సు పొంది ఉండాలని సూచించారు. ఈ తనిఖీలలో పోలీసు అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# ఆరు లక్షల విలువ గల గంజాయి స్వాధీనం

**-రామగుండం సీఐ కృష్ణకుమార్,ఎస్సై ఉదయ్ కుమార్**
**-గంజాయిని స్వాధీనం చేసుకున్న రామగుండం సిఐ కృష్ణకుమార్, ఎన్ టి పి సి ఎస్ ఐ ఉదయ్ కిరణ్ ను అభినందించిన- పెద్దపల్లి డిసిపి బి రామ్ రెడ్డి**



**చురకలు ప్రతినిధి కమాన్‌పూర్ (అంతర్గాం) మే 15 :** పెద్దపల్లి జిల్లా రామగుండం మండలం పోలీసు వారు రామ గుండం సర్కిల్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ కృష్ణ కుమార్, ఎస్ఐ ఉదయ్ కిరణ్ సుమారు 6 లక్షల విలువ గల గంజాయిని బాధితుల నుండి పట్టుకోవడం జరిగింది. సందర్భంగా ఎన్టిపిసి పోలీస్ స్టేషన్ పరిధిలో పోలీసులు నమ్మదగిన సమాచారం మేరకు భారీ మొత్తంలో గంజాయి స్వాధీనం చేసుకొని ఐదుగురు నిందితులను అదుపులోకి తీసుకున్నారు.పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం, ఒడిశా రాష్ట్రం నుండి హైదరాబాద్‌కు అక్రమంగా గంజాయి తరలిస్తున్నారనే సమాచారంతో ఎన్టీపీసీ మెటీరియల్ గేట్ దగ్గలో తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా తెలుపు రంగు మారుతి సుజుకి సెలెరియొ వి ఎక్స్ ఐ కారు నెం. ఓడి 34 బి 6643 ను ఆపి తనిఖీ చేయగా కార్ డిక్కీ స్టెప్నీ మ్యాట్ క్రింది గంజాయి ప్యాకెట్లను దాచి ఉంచి దాని పై విమలు బ్యాగ్ కప్పబడి దాచిపెట్టిన 12 కిలోల గంజాయి గుర్తించారు. అనంతరం నిందితులను విచారించగా ఒడిశా రాష్ట్రంలోని చిత్రకొండ ప్రాంతం నుండి గంజాయిని కొనుగోలు చేసి హైదరాబాద్‌లో విక్రయించేందుకు తీసుకెళ్తున్నట్లు అంగీకరించారు.

**నిందితుల వివరాలు**

రాజేష్ కుమార్ నాయక్ (35సం), బలిమెల గ్రామం, మల్కాంగిరి జిల్లా, ఒడిశా రాష్ట్రం,ఎస్ కే బషీర్ (34సం), బలిమెల గ్రామం, మల్కాంగిరి జిల్లా, ఒడిశా రాష్ట్రం,చైతన్య మాడి (41సం), తేంతులిగూడ గ్రామం, మల్కాంగిరి జిల్లా, ఒడిశా రాష్ట్రం,గౌతమ్ రాయ్ (28సం), ఎంవీ -123 గ్రామం, మల్కాంగిరి జిల్లా, ఒడిశా రాష్ట్రం,సిద్ధార్థ రంజన్ దాస్ (34సం), బలిమెల గ్రామం, మల్కాంగిరి జిల్లా, ఒడిశా రాష్ట్రం,సీజ్ చేసిన వస్తువులు-12 కిలోల గంజాయి, మారుతి సుజుకి సెలెరియో విఎక్స్ఐ కారు నెం. OD34 B 6643, 3-మొబైల్ ఫోన్ లు ఈ కేసులో గంజాయి ని పై వ్యక్తులకు వెంకటి ప్రస్తుతం పరారీలో ఉన్నాడని, అతని కోసం పోలీసులు గాలింపు చర్యలు చేపట్టినట్లు తెలిపారు.స్వాధీనం చేసుకున్న గంజాయి విలువ సుమారు రూపాయలు .6,00,000/-లక్షలు ఉంటుందని పోలీసులు తెలిపారు. నిందితులపై ఎన్ డి పి ఎస్ యాక్ట్ ప్రకారం కేసు నమోదు చేసి దర్యాప్తు కొనసాగిస్తున్నట్లు వెల్లడించారు. గంజాయి అక్రమ రవాణాను అడ్డుకొని, ప్రతిభ కనబరచి నిందితులను పట్టుకున్న రామగుండం సర్కిల్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ కృష్ణ కుమార్, ఎన్టిపిసి సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ టి. ఉదయ్ కిరణ్,పోలీస్ సిబ్బందిని పెద్దపల్లి డీసీపీ బి. రామ్‌రెడ్డి ప్రత్యేకంగా అభినందించారు. అలాగే విధి నిర్వహణలో అప్రమత్తంగా వ్యవహరించి అక్రమ రవాణాపై కట్టడి చర్యలు చేపట్టాలనిపెద్దపల్లి డీసీపీ బి.రాంరెడ్డి సూచించారు. ఈ కార్యక్రమం లో పెద్దపల్లి డీసీపీ బి. రాంరెడ్డి,ఏసీపీ మడత రమేష్, సీఐ కృష్ణ కుమార్, ఎస్సై ఉదయ్ కుమార్,పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# డెంగ్యూ వ్యాధి నివారణకు సమిష్టిగా కృషి చేయాలి

**-కలెక్టర్ కుమార్ దీపక్**



**చురకలు ప్రతినిధి, మంచిర్యాల, మే 15 :** జిల్లాలో డెంగ్యూ వ్యాధి నివారణకు సమిష్టిగా కృషి చేయాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. ఈ నెల 16వ తేదీన జాతీయ డెంగ్యూ దినోత్సవాన్ని పురస్కరించుకుని శుక్ర వారం జిల్లాలోని నస్పూర్‌లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలోని కలెక్టర్ ఛాంబర్ లో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డా. ఎస్. అనిత, మంచిర్యాల ఆర్డిఓ శ్రీనివాస్ రావు, జిల్లా మాస్ మీడియా అధికారి వెంకటేశ్వర్, అధికారులతో కలిసి డెంగ్యూ నివారణపై గోడప్రతులు, కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ కీటక జనిత వ్యాధుల నిర్మూలన కోసం ముందస్తు చర్యలు చేపట్టాలని, ఎండా కాలం నుండి వర్షాకాలం ప్రారంభ మయ్యే సమయంలో వాతావరణంలో దోమల ద్వారా వచ్చే వ్యాధులను అరికట్టేందుకు చర్యలు చేపట్టాలని తెలిపారు.దోమల ద్వారా మలేరియా, ఫైలేరియా,డెంగ్యూ,చికెన్ గునియా, జికా వ్యాధులు వ్యాపిస్తాయని, పరిసరాల శుభ్రతతో పాటు వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలని తెలిపారు. డెంగ్యూ జ్వరము ఎముకలు, కండరాలు , కీళ్ల నొప్పులతో కూడిన తీవ్ర జ్వరము అకస్మాత్తుగా వస్తుందని, కళ్ళలో నొప్పి, శరీరంపై చిన్నపాటి దద్దుర్లు కనిపిస్తాయని తెలిపారు.అన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో పరీక్ష చేయించుకోవడానికి రాపిడ్ డయాగ్నొస్టిక్ కిట్లు అందుబాటులో ఉన్నాయని,జిల్లాలో తెలంగాణ డయాగ్నొస్టిక్,జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిలో ఎలిసా టెస్ట్ అందుబాటులో ఉందని, ప్రజలు ఎలాంటి భయాందోళన చెంద వలసిన అవసరం లేదని తెలిపారు. దోమల నివారణలో భాగంగా వారానికి ఒకసారి డ్రైడే పాటించాలని, ఇంటి ఆవరణలో నీటి నిల్వలు లేకుండా చూడాలని, మురుగు కాలువలలో చెత్తా చెదారం తొలగించాలని తెలిపారు. గ్రామపంచాయతీలు, మున్సిపాలిటీలలో తగు చర్యలు చేపట్టాలని, వైద్య ఆరోగ్యశాఖ అధికారులు సంబంధిత శాఖల సమన్వయంతో పని చేస్తూ జిల్లాలో వ్యాధులు ప్రబలకుండా చర్యలు చేపట్టాలని తెలిపారు . ప్రజలందరూ ఈ కార్యక్రమంలో భాగస్వామ్యం కావాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో మలేరియా టెక్నికల్ సూపర్వైజర్ రవి కిరణ్, సిబ్బంది పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాద బాధితులను పరామర్శించిన "కొండూరి"

**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డిపేట మే 15 :** గంభీరావుపేట మండలం గజ సింగవరం బస్టాండ్‌లో శుక్రవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో గాయపడి న బాధితులను నాఫ్స్కాబ్ మాజీ చైర్మన్ కొండూరు రవీందర్‌రావు పరామర్శించారు.గాయపడిన గోరంటాల గ్రామశాఖ అధ్యక్షులు తల్లి ప్రమాదవ షత్తు గాయపడి ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలోని అశ్విని హాస్పిటల్‌లో చికిత్స పొందుతుంది.ఎల్లారెడ్డిపేట పట్టణ బిఆర్ఎస్ పార్టీ నాయకులు రేసు జగన్ అనారోగ్యానికి గురై చికిత్స పొందు తున్నాడు.ఈ విషయం తెలుసుకొన్న రాజన్న సిరిసిల్ల బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు తోట ఆగయ్య మాజీ జెడ్పిటిసి చీటి లక్ష్మణ్‌రావు,ఎల్లారెడ్డిపేట సర్పంచ్ ఎనుగందుల నర్సింలు, ఉపసర్పంచ్ బందారపు బాల్ రెడ్డి, పట్టణ అధ్యక్షులు ఎడ్ల సందీప్ లు ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలో చికిత్స పొందుతున్న వారిని వారు పరామర్శిం చారు వారికి మెరుగైన వైద్యం అందించాలని డాక్టర్ జి సత్యనారాయణ



స్వామిని డాక్టర్ అభినయ్‌ని వారు కోరారు.

## రైతులకు గన్ని సంచులను
# అందుబాటులో ఉంచాలి



**-ధాన్యం కొనుగోళ్లను వేగవంతంగా పూర్తి చేయాలి**
**-మాజీ మంత్రి టి.జీవన్ రెడ్డి**

**చురకలు విలేకరి, బీర్పూర్, మే 15 :** రైతులకు గన్ని సంచులను అందు బాటులో ఉంచాలని,ధాన్యం కొనుగోళ్ల ను వేగవంతంగా పూర్తి చేయాలని మాజీ మంత్రి టి.జీవన్ రెడ్డి అన్నారు. బీర్పూర్ మండలంలోని బీర్పూర్, తుంగూరు గ్రామాలలో మొక్కజొన్న,వడ్ల కొనుగోలు కేంద్రాలను పరిశీలించారు. తూకంలో జాప్యం లారీల కొరతపై జీవన్ రెడ్డి అధికారులతో మాట్లాడి సమస్యను త్వరగా పరిష్కరించాలని సూచించారు. లారీ ట్రాన్స్ పోర్ట్ వారితో మాట్లాడుతూ కొనుగోలు కేంద్రాలలో 40శాతం కూడా ధాన్యం తూకం కాలేదని, లారీలతో పాటు హామాలి సమస్య ధాన్యం తూకం లేక అమాలికి పని లేక వారు ఉండటం లేదని పేర్కొన్నారు. అధికారులు పర్యవేక్షించి కొనుగోలు కేంద్రాలు ఉన్న సమస్యలను పరిష్కరించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిపి మసర్తి రమేష్, నాయకులు మల్లారెడ్డి, సుభాష్, జితేందర్, రైతులు పాల్గొన్నారు.

## ఖుర్బానీ జంతువుల రవాణాకు
# భద్రత కల్పించాలి

**-దాడులకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలి**
**-కోరుట్ల ఎంఐఎం విజ్ఞప్తి**





**చురకలు ప్రతినిధి కోరుట్ల, మే 15 :** బక్రీద్ పండుగ సందర్భంగా ఖుర్బానీ కోసం చట్టబద్ధంగా తరలించే జంతువుల రవాణాకు పూర్తి భద్రత కల్పించి, అడ్డుకుని దాడులకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరుతూ కోరుట్ల ఎంఐఎం నాయకులు శుక్రవారం పోలీసులకు వినతిపత్రం సమర్పించారు.ఈ నెల 28న బక్రీద్ పండుగ జరగనున్న నేపథ్యంలో ముస్లిం లు సంప్రదాయం ప్రకారం ఖుర్బానీ నిర్వహించేందుకు అనుమతించబడిన బఫెలో ఎద్దులు, మేకలు, గొర్రెలను రవాణా చేస్తారని తెలిపారు. ఖుర్బానీ మాంసాన్ని బీదలకు, బంధుమిత్రులకు పంచడం శతాబ్దాలుగా కొనసాగుతున్న ఆచారమని పేర్కొన్నారు.ప్రతి సంవత్సరం బక్రీద్ సందర్భంగా కోరుట్ల పట్టణం, పరిసర గ్రామాల్లో ఖుర్బానీ కోసం తరలించే జంతువులను కొందరు అడ్డుకోవడం, ముస్లింలపై దాడులకు పాల్పడడం జరుగుతోందని ఆందోళన వ్యక్తం చేశారు. చట్టబద్ధంగా అనుమతించబడిన జంతువులనే ఖుర్బానీ కోసం వినియోగిస్తున్నప్పటికీ కొందరు చట్టాన్ని తమ చేతుల్లోకి తీసుకుంటున్నారని ఆరోపించారు. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా ముందస్తు చర్యలు తీసుకుని, ఖుర్బానీ జంతువుల రవాణా సమయంలో పోలీసు బందోబస్తు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. అలాగే స్లాటర్ హౌస్ పరిసరాల్లో మున్సిపాలిటీ ద్వారా శుభ్రత చర్యలు చేపట్టాలని కోరారు. ఈ కార్యక్రమంలో కోరుట్ల ఎంఐఎం పార్టీ అధ్యక్షుడు ఎండి రఫీ, ప్రధాన కార్యదర్శి వాజిద్, నాయకులు రషీద్, రహీల్, చంద్ సమీర్ తదితరులు పాల్గొన్నారు.